GOLKONDA PATRIKA
HYDERABAD Dt.

చందా వివరాలు	సంపుటము 10
సంవత్సరానకు రు. 26-0-0	సంచిక 18
అర్ధ " 13-0-0	పేజీలు 5
మూడుమాసాలకు 6-12-0	విడిప్రతిక 0 1-0

హైద్రాబాద్ 22-1-1957 మంగళవారము

తెలంగాణా జాతీయదిన పత్రిక

Estd 1925 Regd H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

22-1-1957

100635

మంచివనికీ దుష్ఫలితమే!

రాయగడ్, జనవరి 21

భార్య చనిపోయినందున, ఇరువురు కన్నులను, ఒక చిన్న చెల్లెన్ని యింట్లో సాక గుండులకై పాకశాలకు గడ కొడుకును వంటని నేరంబోద లక్ష్మణ్ నా అనే బండివానికి 20 .. పోలీసు లాకప్, అరదండాలతో కోర్టుకెక్కు, రెండు రూపాయలు జరిమానా కట్టుకోడం తప్పలేదు. అతని కొడుకు సువన్ నా 9 యేండ్ల వాడు.

ఇంతకూ శుభ్రాంతాల్లో విద్య నిర్బంధించబడింది! (యు-పి ఐ)

కమ్యూనిస్టులు, కాంగ్రెసుతో వైరుధ్యమే ఘన మనుకోరాదు

భువనగిరిలో ఎన్నికల ఉద్యమం

రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ కె. వి రంగారెడ్డిగారిచే ప్రారంభోత్సవం

(స్వ. వి.)

భువనగిరి, జన 21

తాలూకా కాంగ్రెసు పట్టణ కాంగ్రెసు కార్యకర్తల సమావేశము తాలూకా కాంగ్రెస్ ఆఫీసులో శ్రీ కె.వి రంగారెడ్డిగారి అధ్యక్షతన 17 వ తేదీన జరిగెను. అన్ని వార్డులవ గ్రామకమిటీలనుంచి కార్యకర్తలు పర్తులు అనేకమంది పాల్గొనిరి. తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పురుషోత్తమరెడ్డిగారు సభను ప్రారంభించారు. మంత్రిగారికి తాలూకా పట్టణ కార్యకర్తలను పరిచయం చేయించిరి. తరువాత పట్టణ కార్యకర్తల ఎన్నికల గురించి చెప్పిరి శ్రీ గౌ మంత్రిగారు మాట్లాడుచు కాంగ్రెసు కార్యకర్తలపైన అనేక గురుతర బాధ్యతలకలవని కె.వి రంగారెడ్డిగారిని భువనగిరి నియోజక వర్గంనుండి ఎన్నికలలో గెలిపించడానికి కార్యకర్తలంతా పట్టణ ప్రముఖులు ఐక్యతతో కృషి చేయాలని ఉద్బోధించిరి తెలంగాణలో భూదాన యజ్ఞం ప్రారంభమయినది. నుదిగాల భారతదానికి వ్యాపింపచేయుటకు గ్రామం పురుషుడు శ్రీ కె.వి రంగారెడ్డి సేవప్రజలకు తమ పౌరుషాన్ని అప్పగించుటయే తమ పౌరుషాన్ని యీ ఉద్యమము ద్వారా వ్యక్తపరచాము. యీ ఉద్యమము రచ్చ విజయవంతమవుతున్నదని పోటు అయినది యీ ఉద్యమము భారతదానికి కాగ యావత్తు ప్రపంచాన్ని ఆకర్షించిన- యీ ఉద్యమానికి నాందివలికిన శ్రీ వి- రంగారెడ్డిగారు కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించబడటం మన కెంతో గర్వ కారణమని అన్నారు. సాంఘిక సేవకట్ల యీయనగారి కున్న అభిమానం విజయ అవకాశాలు కాబ్బించు తున్నవని మంత్రిగారు అన్నారు. కాంగ్రెసు చేసి నటువంటి కృషిని ఎన్నికల ప్రచారిక గ్రామీణులకు తెలియపరచి గ్రామాలలో కాగా ప్రచారం చేయాలని కాంగ్రెసు సంకల్పించిన సాంఘిక వ్యవస్థా నిర్మాణానికి ప్రతి కార్యకర్త సాయపడుతుల కృషిచేయాలని ఉద్బోధించిరి-

దేశపునర్నిర్మాణంపట్ల తనకర్తవ్యం విస్తరించిన కమ్యూనిస్టుపార్టికి నేడొక పాలసీఅంటూలేదు

రాజీనామా లిచ్చిన 5గురు ప్రముఖ తెలంగాణా

కమ్యూనిస్టుల నిశితవిమర్శ

"పార్టి తప్పుడు పంథాను నరిచిద్దడం అసాధ్యమని గుర్తించి విడిపోతున్నాం"

హైద్రాబాద్, జనవరి 21

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ ప్రముఖ సభ్యులు అయిదుగురు నేడు కమ్యూనిస్టు పార్టీ ఆయోమయ విధానాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఒక సుదీర్ఘ ప్రకటన ద్వారా తమ రాజీనామాలను వెల్లడించారు. వీరిలో ముగ్గురు తెలంగాణ పోరాట సందర్భంగా రహస్యజీవితము, జైలు శిక్షలు అనుభవించినవారుకూడాను.

జనవరి 30
వీర సంస్మరణ దినం

హైద్రాబాద్, జనవరి 21

భారత స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన యోధుల సంస్మరణ చిహ్నంగా జనవరి 30 వ తేదీ ఉదయం 11 గంటలకు అన్ని కార్యాలయాలలోనూ, వర్క్‌షాపులలోనూ, ఫ్యాక్టరీలలోనూ, పాఠశాలల్లోనూ, కళాశాలలు సమకూడు ఇతర ప్రదేశాలలోనూ రెండు నిముషాలపాటు మౌనం వహించవలసియుంటుంది. రోడ్లపై నడిచే వారిజనులూ ఎక్కడి గారక్కడ ఆపివేయవలసియుంటుంది. అదేరోజు 11 గంటలకు జరుగుచున్న విశేషాలు, సభలు, రైళ్ళ ఆగు స్టేషన్లలో కొద్దిసేపు నిలిపివేయవలసియుంటుంది. మౌనం ఆకస్మికం కాదు దాని చిహ్నంగా శబ్దం వ్యాపారాదు చేయవలసియుంటుంది.

రైతు సంఘానికి రాజీనామా

హైద్రాబాద్, జన 21

నిడిపెల్లి గ్రామస్థులు శ్రీ కె. మల్లారెడ్డిగారు ఇంతకు పూర్వము రైతు సంఘములో సభ్యులుగా ఉండెను కాని కొన్ని కారణముల చేత తమ తమ సభ్యత్వ పత్రాలు తన ప్రాంతపు కార్యకర్తలకు రాజీనామా ఇచ్చినారు.

శ్రీ సి. తిరుమలరావు (నూకాపేట పార్టీ నిర్మాణకులలో ఒకరు), శ్రీ ఎం. అనంతరెడ్డి (రామన్నపేట తాలూకా పార్టీ కార్యదర్శి), శ్రీ పి. రామకోటేశ్వరరావు (నల్గొండ నగర్), శ్రీ ఎం. జానకిరాములు (మిర్యాలగూడెం), శ్రీ పి. ఆంజనేయులు (నల్గొండ నగర్) గార్లు పార్టీ నుండి రాజీనామా చేసినట్లు కాబోయిన ప్రకటనలో ఇలా వివరించబడింది.

"మేము గత పదిహేను సంవత్సరములనుండి భారత కమ్యూనిస్టు పార్టీ తప్పుడు పాలసీలకు వ్యతిరేకంగా పోరాడుతూ వచ్చాం. ఈ విషయం పార్టీలోనివారికి, బైటకూడా తాలూకుండికి తెలిసిన విషయమే.

జనరల్ ఎన్నికలు జరుగనున్న ఈ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ, తదితర రాజకీయ పార్టీల ప్రజలకుండు తమ ఆర్థిక, రాజకీయ విధానాలు పెట్టటం జరుగుచున్నది.

కమ్యూనిస్టు పార్టీకి ప్రస్తుతము ఒక పాలసీ అంటూ లేదు.

ఎన్నికల ప్రణాళికను మాత్రం ప్రకటించారు.

పార్టీ చేసిన తప్పులను దిద్దుకోలేని మేము- అంతర్గత పోరాటాన్ని కొనసాగించడం ద్వారా పార్టీని కాపాడే స్థితిలోనాడు లేదని గమనించాం. పార్టీలోనూ నాడు దమ్మున్నవారిదే రాజకీయం.

మంచాల పుక్కటారిదే అధికారం- పార్టీ నిర్మాణ సూత్రాలు విస్మరించి జనిస్తిని- అవకాశవాద రాజకీయాలకు విలువ పెరిగింది- కనుక జనరల్ ఎన్నికలలో తప్పుడు రాజకీయాలతో పాలు అభ్యర్థుల నియామకంలో అయా నియోజక వర్గాలలోని రాజకీయ పరిస్థితిని బట్టిగాక, దీనికి కూడికి తెలుపుతున్న పూనుకునేవారిని నమ్మకస్థిపెట్టే ఉద్దేశంతోనే చాలావరకు నిర్ణయాలు తీసుకోబడినవి.

కమ్యూనిస్టుపార్టి రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిస్థితులమీద ఆధారపడి తన పాలసీని నిర్ణయించుకునే బదులు పిడిసూత్రాలను ఆధారం చేసుకొంటున్నది.

పార్టికి ప్రజల పరిస్థితులలో వస్తున్న మార్పుపై అవగాహన లేకుండా పోతున్నది-

భారత ప్రభుత్వం భూస్వామ్య వ్యతిరేక సాగుబడ్డ వ్యతిరేక స్వభావం కలిగివుండి ప్రజా ఆర్థిక, సాంఘిక, పరిస్థితిని కాపాడేయటకు విముఖత వద్దకువను చేసకట్టినదనే విషయాన్ని పైకం గుర్తించలేదు

కమ్యూనిస్టు పార్టి దేశంలోని నిపట్టణ, గ్రామీణ, మేధావి వర్గాన్ని, సుస్థిర తర గతి ప్రజలను, జాతీయ బూర్జువా వర్గాన్ని తనవైపు ఆకర్షించడంలో విఫలమైంది.

ఫలితంగా కర్షక, కార్మిక జన సామాన్యపు ప్రయోజనాల దృష్ట్యా వారి ఉద్యమాలను నడపడంలోకూడా విఫలత చెందింది- ప్రజా ఉద్యమాలన్నీ బలహీనపడినవి- పార్టి పెరుగుదల లేకపోగా క్షీణించిపోతున్నది-

1948 తరువాత కూడా తెలంగాణాలో సాయుధ పోరాటాన్ని మూర్ఖముగా కొనసాగించడం, ఆంధ్రఎన్నికలలో పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే వీరాలు, వాటి విఫలత కూడా తు విషయాన్నే రుజువు చేస్తున్నవి-

దేశపునర్నిర్మాణ కార్యక్రమంలో పార్టి తనవంతు కర్తవ్యాలను నిర్వరించి దేశ లక్ష్యాలను సిద్ధించుటకు మాత్రమే సిద్ధమైనది-

ఇతర దేశాల కమ్యూనిస్టు నాయకులు మనదేశాన్ని పర్యటించి వాస్తవాన్ని పైటపెట్టారు- అయినా పాలసూటి రాజకీయ తీర్మానం వల్ల ఉత్తేజితులైనవారు లేరు- పైగా సర్వత్రా వ్యతిరేకతను సృష్టించుకొన్నది-

భారత జాతీయ కాంగ్రెస్ ఎడల అనుసరించిన దుర్విధానం నేడువిపర్యవసించవలసివుంది

కాంగ్రెస్ విధానాలలో కొన్ని ఆచరణకు భిన్నంగా ఉన్నమాట యథార్థం. కాంగ్రెస్‌లోని అభివృద్ధి నిరోధకుల కుటిల ప్రయత్నాలను తప్పకుండా ఎదిరించవలసిందే. దీనితో పాటు మనపై ఒక గురుతర బాధ్యత వుందనే విషయం కూడా మరచిపోరాదు. అదేమంటే భారత ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయ రంగాలలో నేడవలంబిస్తున్న మంచి విధానాలను బ్రతికయ పూర్వకంగా బలపరచి ముందుకు తీసుకపోయే పద్ధతి.

కాంగ్రెస్ వ్యతిరేకతయే తమ ప్రధానలక్ష్యంగా పెట్టుకొని దేశపాలసీల నిర్ణయించటంకంటే పరిహాసపదే లేదు

ఆంధ్ర ఎన్నికలలో చక్కని సూచనలు లభించాక కూడా తిరిగి ఈ జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ వాన్ని పైటపెట్టారు- అయినా పాలసూటి రాజకీయ తీర్మానం వల్ల ఉత్తేజితులైనవారు లేరు- పైగా సర్వత్రా వ్యతిరేకతను సృష్టించుకొన్నది-

భారత జాతీయ కాంగ్రెస్ ఎడల అనుసరించిన దుర్విధానం నేడువిపర్యవసించవలసివుంది

కాంగ్రెస్ విధానాలలో కొన్ని ఆచరణకు భిన్నంగా ఉన్నమాట యథార్థం. కాంగ్రెస్‌లోని అభివృద్ధి నిరోధకుల కుటిల ప్రయత్నాలను తప్పకుండా ఎదిరించవలసిందే. దీనితో పాటు మనపై ఒక గురుతర బాధ్యత వుందనే విషయం కూడా మరచిపోరాదు. అదేమంటే భారత ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయ రంగాలలో నేడవలంబిస్తున్న మంచి విధానాలను బ్రతికయ పూర్వకంగా బలపరచి ముందుకు తీసుకపోయే పద్ధతి.

కాంగ్రెస్ వ్యతిరేకతయే తమ ప్రధానలక్ష్యంగా పెట్టుకొని దేశపాలసీల నిర్ణయించటంకంటే పరిహాసపదే లేదు

ఆంధ్ర ఎన్నికలలో చక్కని సూచనలు లభించాక కూడా తిరిగి ఈ జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ వ్యతిరేక విశ్వసంఘటనకు కమ్యూనిస్టులు పూనుకున్నారు. కనుక, మా అభిప్రాయమేమంటే, దేశంలోని పార్టీలన్నీ మొదట దేశపునర్నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి. నిర్మాణ కార్యక్రమాలను విజయవంతం చేయటానికి తమశక్తిని ధారపోయాలి అప్పుడే ప్రజలు తమ మిత్రులెవరో శత్రులెవరో తెల్సుకోగలుగుతారు.

దేశపునర్నిర్మాణ కార్యక్రమాలను చిన్నచూపు చూసేవారికి ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడే హక్కుండదు.

సోషలిజాన్ని సాధించటానికి విశాలజాతీయ విశ్వసంఘటనను వ్యతిరేకిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టి పంకురిక విధానాలకు కట్టుబడి వుండడం ఇష్టంలేదని మేము పార్టీ నుండి వైదొలగదలచినాము."

ఆంధ్ర ప్రదేశ్ హోం శాఖా మంత్రి శ్రీ వి. గోపాలరెడ్డి గారు నేటి ఉదయం గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరికి ప్రయాణమై పోయినారు. శ్రీ గోపాలరెడ్డి తిరిగి రాజధానికి జనవరి 26 వ తేదీన చేరుకుంటారు. అదేరోజున వారు పోలీస్ పరేడ్‌కు అధ్యక్షత వహిస్తారు.

కాంగ్రెస్‌నే గెలిపించండి

శ్రీ వాసుదేవనాయక్ విజ్ఞప్తి

హైద్రాబాద్, జనవరి 21

నిన్న నారాయణగూడలోని హనుమాన్ దేవాలయంలో ఎన్నికల ప్రచార సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఉపన్యసిస్తూ "అయిదు సంవత్సరాలకింద త్రివర్ణపతాకం ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధికై వివిధ రంగాలలో చేసిన కృషిని వివరించారు. కొద్దిరోజులలో తిరిగి ఎన్నికలు జరుగగలవనియూ, అప్పుడు కూడా మనకు మరల కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించవలసిన కోరిక జరిగిన అభివృద్ధికన్నా జరుగవలసిన అభివృద్ధియే ఎక్కువని చాటుకై నిస్వార్థంగా కృషి చేసే కాంగ్రెస్ మాత్రమేనని, అట్టి కాంగ్రెస్ విజయానికి ప్రతిజ్ఞ లోచ్చాలని అభ్యర్థించారు. (ఎ-వి)

వ్యతిరేక విశ్వసంఘటనకు కమ్యూనిస్టులు పూనుకున్నారు. కనుక, మా అభిప్రాయమేమంటే, దేశంలోని పార్టీలన్నీ మొదట దేశపునర్నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి. నిర్మాణ కార్యక్రమాలను విజయవంతం చేయటానికి తమశక్తిని ధారపోయాలి అప్పుడే ప్రజలు తమ మిత్రులెవరో శత్రులెవరో తెల్సుకోగలుగుతారు.

దేశపునర్నిర్మాణ కార్యక్రమాలను చిన్నచూపు చూసేవారికి ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడే హక్కుండదు.

సోషలిజాన్ని సాధించటానికి విశాలజాతీయ విశ్వసంఘటనను వ్యతిరేకిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టి పంకురిక విధానాలకు కట్టుబడి వుండడం ఇష్టంలేదని మేము పార్టీ నుండి వైదొలగదలచినాము."

ప్రభుత్వ వ్యవహారాలు తెలుగులో జరగాలి

ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం సూచన

కాంగ్రెసు అభ్యర్థుల్ని గెలిపించ వలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 20

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరిపాలన యికముందు సాధ్యమైనంతవరకూ తెలుగులోనే జరగాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నేడిక్కడ ఒక తీర్మానంలో కోరింది. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఎం. పి. అధ్యక్షత వహించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో గోదావరి నదిపై పులిచింతల ప్రాజక్టు, కృష్ణానదిపై నిడ్డేశ్వరం ప్రాజక్టును చేర్చించడానికి కేంద్రాన్ని కోరవలసిందిగా మరో తీర్మానంలో కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. తీవ్రవలన ఆంధ్ర ప్రదేశ్‌లో ఆహార ఉత్పత్తి పెంచి పారిశ్రామిక అభివృద్ధికి దోహదం జరుగుతుందని పేర్కొనబడింది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ 9 సంవత్సరాలలో ప్రధాని శ్రీ నెహ్రూ నాయకత్వంలో దేశం సాధించిన అభివృద్ధి, పంచశీలపై ఆధారపడియున్న అయన విదేశాంగ విధానం అంతర్జాతీయముగా గౌరవాన్ని పొంది ప్రపంచ శాంతికి పరిపోషణకు దోహదం చేస్తున్న, ఈ సందర్భంలో కాంగ్రెసు అభ్యర్థులకే ఓటువేయ వలసిందిగా మరో తీర్మానంలో దేశంలోని ఓటర్లు కోరబడినారు.

తమ తమ నియోజక వర్గాలలో కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి అవిరళ కృషిచేయవలసిందిగా సమావేశం కాంగ్రెసు కమిటీలకు, కాంగ్రెసు కార్యాలయాలకు విజ్ఞప్తి చేసింది.

ఎ. పి. సి. సి అర్థ సంవత్సర అంతట్లను కార్యవర్గం ఆమోదించినది.

ఈ కింద పేర్కొనబడిన కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ నీలం సంజీవరెడ్డి, అల్లూరి సాక్షిరాజు, పి. వెంకట సుబ్బయ్య, పి వెంకటరావు, కె సి. తిమ్మారెడ్డి, పి. కాసిరెడ్డి, టి విరంజీవరావు, ప్రగడ కోటయ్య, మిస్సు అనూర్యాకాకాయణ, ఎం వర్మంకాకా, మూరంశెట్టి అంకినీడు, వేమూలి కూర్మయ్య, ఎం. వి. కృష్ణారావుగార్లు.

ప్రత్యేకాహ్వానంపై పాల్గొనినవారు హాజరైనారు. శ్రీ కళా వేంకట్రావు, ఎన్- పి- పి- పట్టాభి రామారావు, పి- తిమ్మారెడ్డి, కానుగ్రా నంద రెడ్డి, మంతెన వెంకట్రా మొదలగువారు తిరుమల రావుగారలు

పర్గి, షాద్‌నగర్ నియోజకవర్గాల

కాంగ్రెస్ అభ్యర్థుల ఘనమైన ఆదరణ

హైద్రాబాద్,

పర్గి నియోజక వర్గంను కలకు పోటీచేస్తున్న కా అభ్యర్థి శ్రీ ఎన్- వెంకటస్వా నియోజకవర్గ గ్రామాల్లో పర్యటించి నేడు పగటికి వచ్చారు. వర్గంలో కాంగ్రెసుకు అనుకూలంగా ఉన్న స్పష్టమైంది. తిరిగి 27 తేదీలో కర్తల పర్యటనం జరుగుతుంది.

శ్రీ వెంకటస్వామిగారి పర్గి నియోజకవర్గంలో ఘనమైన కాంగ్రెస్‌ను ప్రజలు స్వాగతం చేశారు నియోజక వర్గంలో ఒక పి- పి- ప్రతిష్ఠగా ఉన్నారు

షాద్‌నగర్ నియోజక వర్గం కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీమతి పాపారెడ్డి సంగ్ర స్వతంత్ర - ప్రజాతిరస్కరణపై నిలబడిన శ్రీ కాదేవరెడ్డిగారు విరమించుకున్నట్లు వార్త తెలిసినదే. (ప్ర- ఐ-)

ఫ్లాన్ ప్లానింగ్‌స్కీంలకు ఈయేడు 11 లక్షలు

రాష్ట్రస్థానిక స్వపరిపాలన శాఖ ఇన్స్‌పెక్టర్ జనరల్ వెల్లడి

కర్నూలు, జనవరి 21

మున్సిపాలిటీలు, పట్టణ పాంతపం శాయతుల వివిధ ప్రణాళిక కొరకు పట్టణ ప్లానింగ్ కొరకు ఆంధ్రప్రాంతమందు 1957-58 లో 10 92 లక్షలను కెచ్చించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఖర్చు చేయాలనుకొంటున్నట్లు స్థానిక స్వపరిపాలనశాఖ ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ ఎ. రాఘవరెడ్డి నేడిక్కడ తెలిపారు.

ఈ మొత్తంనుండి 10 48 లక్షలు అయా మున్సిపాలిటీలకు, పంచాయతులకు ఋణాలుగా ఇవ్వబడుతాయి బస్టాండ్లు, మార్కెట్లు, ప్రమాదకేంద్రాలు, పార్కులు, అటవీస్థలాలు, రోడ్ల మరమ్మతు మున్నగువాటికై యీ ఋణాలు కెచ్చించ బడవలసి ఉంటుంది.

మరో 44 వేల ఖర్చులో పట్టణ ప్లానింగ్‌లో ఉద్యోగులకు శిక్షణ గరపబడుతుంది మద్రాసు పౌన్ ప్లానింగ్ పట్టణం 40 మున్సిపాలిటీల్లోను, 67 మేజర్ పంచాయతుల్లోను అమలులో ఉంది. 129 పౌన్‌ప్లానింగ్ స్కీములు తయారు చేయబడగా 32 స్కీములను ప్రభుత్వం ఆమోదించింది. వీటిలో విశాఖపట్నం, అనకాపల్లి, పిఠాపురం, కర్నూలు, గుంటకల్లు నగరాలకూడా ఉన్నాయి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పౌన్‌ప్లానింగ్ స్కీములకు రూపకల్పన 488 లక్షలు ఖర్చుపెట్టబడుతాయని కూడా శ్రీ రాఘవరెడ్డి తెలియజేశారు

అయన ఆంధ్రప్రాంతంలో పర్యటించి ఎన్నికలు దాదాపు పూర్తయినట్లేనని కూడా అన్నారు తాలూకా జిల్లా స్థాయిల్లో పంచాయతీ సంస్థలకు ఎన్నికలు జరుపుటకు అయన దర్శనం తీసుకుంటున్నారు.

ధాన్యపు మిల్లులలో క్రొత్త కార్మికులు

గుంటూరు నగరంలో ఇంకా 144 వ సెక్షన్

గుంటూరు, జన 21

ఇక్కడ ఉన్నశాయిమిల్ ధాన్యపు మిల్లులలో మూడు పరిశ్రమలలోనే పనిచేస్తున్నవని ఇక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నవి అన్ని మిల్లులలో కొత్తగా కార్మికులను నియమించి పనులను సాగిస్తున్నారట. పాత కార్మికులకు, మిల్లు యజమానులకు కొన్ని కార్మిక కోర్కెల విషయంలో భేదాభిప్రాయంవచ్చి వ్యవహారం కెడిసి పరిస్థితులు చేజారిపోకుండా చూస్తామనికూడ కాని జాగ్రత్తలు ప్రకటించారు ఇంకా నగరంలో సి ఆర్-పి-సి- 144 వ సెక్షన్ అమలులో ఉండబడినది కాని జాగ్రత్తలు ప్రకటించారు ఉంది

రష్యాలో మళ్లీ అణు ప్రయోగం

వాషింగ్టన్, జన 21

సోవియట్ యూనియన్‌లో మరొక్క కొత్త అణుప్రయోగం జరిగినట్లు అమెరికా ఫెడరల్ కమిషన్ నిన్నరాత్రి యిక్కడ ప్రకటించింది.

ఫెడరల్ అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు లూయిస్ స్ట్రాస్ ఒక ప్రకటనలో 1956 నవంబర్ 17 నుండి జరుగుతున్న సోవియట్ అణుశక్తి ప్రయోగాలలో ఒకటి సోవియట్ యూనియన్‌లో జరిగిందని అన్నారు.

మధ్య ప్రాచ్యంపై ఐక్యపథకం

పట్లఅంకారాసమావేశంసంతృప్తి

సూయజ్ కాలువ ఈజిప్టు క్రింద ఉండరాదని అభిప్రాయ ప్రకటన

అంకారా, జన 21

బాగాదు కూటమికి చెందిన నాలుగు ముస్లిం రాజ్యాలు, టర్కీ, పాకిస్థాన్, ఇరాక్, ఇరాన్- గత శనివారంనుండి ఇక్కడ చర్చలు జరిపి తుదకు మధ్యప్రాచ్య రక్షణకు ఐసెన్‌హోవర్ పథకం పట్ల సంతృప్తిని వెల్లడిస్తూ ప్రకటించాయి.

సూయజ్ కాలువ ద్వారానాకాయాన స్వేచ్ఛ అవసరమని, కాలువ విదేశపు రాజకీయాధిపత్యం క్రిందనూ ఉండరాదని యీ రాజ్యాలు భావించాయి ఈజిప్టుకుడి విదేశీ సేనలు పైజాంగాలని కోరుతూ తుది ప్రాచ్య రక్షణ పథకాన్ని యు ఎన్- అసెంబ్లీ కార్యక్రమంలో ఉంచాలని యీ ముస్లిం రాజ్యాలు సూచించాయి. పాలస్తీనా సమస్య, పైప్ లైన్ సమస్యల పట్ల కూడా అంకారా స్థానికి ఆందోళన వ్యక్తపరచబడింది-

ముస్లిం ప్రాచ్యంలో విశ్వాసం కార్యకలాపాలకు కాపిట్టాలని శాంతిభంగం గడబిడ చేయకుండా ఎవ్వరూ చేయరాదని కూడా యీ నాల్గు ముస్లిం రాజ్యాలూ కోరాయి- అల్జీరియా స్వాతంత్ర్య పోరాటాన్ని ఈ రాజ్యాలు బలపరిచాయి-

మరి కొందరు పి.డి.ఎఫ్.అభ్యర్థులు

హైద్రాబాదు, జన 21

పి-డి ఎఫ్- తరపున యీ మూడు ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు మరికొందరు వివరం ప్రకటించబడినారు:

పార్లమెంటు పి- పి- బిరాల రామ ఎం పి (ఖమ్మం) పి లక్ష్మీదాస్ (ఎ- కామారెడ్డి), అసెంబ్లీ: రాజాగౌడ్ (జాల్కొండ), అర్- కాలాచారి (కామారెడ్డి-రి), అ (దొమ్మాట), దేవయ్య (మ కాడ్-రి), ప్రభాకర్ (జ రాఘవులు(జడ్చర్ల-రి) కె (ఇల్లెందు-రి).

వీరిలో ఇద్దరికి ప్రకటిం పి-డి-ఎఫ్- అభ్యర్థులు టు 8 మంది, అసెంబ్లీకి 5

అనంతపురం కళాశాల విద్యార్థ

అనంతపురం, జన 2

అనంతపురంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 500 మంది జన 15వ తేదీనుండి సమ్మె చేస్తున్నారు

ఈ సమ్మెకు కారణం పర్సంటేజీ పరీక్షకు హాజరు కాకుండ 12 మంది విద్యార్థులు పిన్నట్ డిటెన్యూ చేశారని తెలుస్తున్నది.

గవర్నర్ పీఠపముఖ్యుడునిజాం

రాష్ట్రంలో ప్రాధాన్య స్థాయివారీ జాబితా

హైద్రాబాద్, జన 21

అన్ని ప్రభుత్వ ఉత్సవ సమావేశాల్లోను నిజాంకు గవర్నర్ తర్వాత ప్రాధాన్యం ఇవ్వబడగలదు. నిజాం తర్వాతనే ముఖ్యమంత్రికి ప్రాధాన్యం ఉంటుంది.

గవర్నర్ ఆదేశించిన ప్రాధాన్య స్థాయివారీ జాబితా ఇలా ఉంది.

ప్రథమస్థానం గవర్నర్, తర్వాత నిజాం, పిమ్మట ముఖ్యమంత్రి, ఆ తర్వాత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పిదప మరునగ ఎనుకనభ అధ్యక్షుడు, స్పీకరు, మంత్రులు, మీరాన్ యువరాజు, జనరాన్ పల్లె నవాబు, మోఅజ్జాంజా బహదర్, హైకోర్టు న్యాయమూర్తులు, డిప్యూటీ స్పీకర్, పార్లమెంటు సభ్యులు, మాజీమంత్రులు, ప్రతిపక్షాల నాయకులు, మేయర్లు, శాసన సభ్యులు

ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి రెవెన్యూ బోర్డు సభ్యులకన్న అధిక ప్రాధాన్యం ఉంటుంది.

(ఎ-ఎన్-ఎస్-)

రష్యా కమ్యూనిస్టు పార్టి శత్రువులు

తొలిసారిగా పార్టి పత్రిక హెచ్చరిక

మాస్కో, జన 21

సోవియట్ కమ్యూనిస్టు పార్టిలో శత్రువుల కార్యకలాపాలపై తొలిసారిగా కమ్యూనిస్టు పార్టి లైన్ హెచ్చరిక చేసింది. పార్టీ అనే అధికారిక పత్రికలో పార్టిలో పని చేయించి యితర కమ్యూనిస్టు సహచరులతో లాభపడి పార్టీ విధానాలకు కార్యకలాపాన్ని కొనసాగించిన విషయాన్ని ఆ పత్రిక ప్రకటించినది.

ఉపట్టికలు పులుకొద్ది మంత్రి పార్టీ సభ్యులు వారిపట్లఆదేశిస్తుత్తరైనంటాలని పత్రిక హెచ్చరించినది.

మిన్‌స్కీ అనే మరో అధికుడుకూడ పార్టీ రహస్య పత్రాలను బహిరంగపరిచాడు ఆ పత్రిక పేర్కొన్నది ఈ సందర్భంలో జాగ్రత్త వహించకుంటే శత్రువులకు పరిస్థితిని విని యోగించుకొనే వారుంటారని ఆ పత్రిక పేర్కొన్నది.

అనంతపురం

మరి కొందరు పి.డి.ఎఫ్.అభ్యర్థులు

హైద్రాబాదు, జన 21

పి-డి ఎఫ్- తరపున యీ మూడు ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు మరికొందరు వివరం ప్రకటించబడినారు:

పార్లమెంటు పి- పి- బిరాల రామ ఎం పి (ఖమ్మం) పి లక్ష్మీదాస్ (ఎ- కామారెడ్డి), అసెంబ్లీ: రాజాగౌడ్ (జాల్కొండ), అర్-

తొలగించబడిన ఆర్. టి. డి. పనివారలు

ఖాళీలు ఏర్పడిన పనిలోకి నుకొనేందుకు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, జన 20

తొలగించబడిన రోడ్ ట్రాన్స్పోర్టు పనివారలు ఖాళీలు ఏర్పడి న్నందు అశాఖలోకి తీసుకొనబడ గలరని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హామీ ఇచ్చినట్లు ప్రజాసోషలిస్టు పార్టీ ఒక ప్రెస్‌నోట్ ద్వారా తెలుపుతున్నది. ముఖ్యమంత్రిని ప్రజాసోషలిస్టు మంత్రి వర్గమునకలిసి సమ్మెకారణముగా తొలగించబడిన ఆర్-టి-డి-కార్మికుల గూర్చి వివేచించినది.

పి-ఎస్-పి- నాయకుడు కె వెంకటేశం కొంత కాలం క్రితం వీరి సమస్యపైనే 13 రోజులు నిరాహార దీక్షను పూనిన సంగతి పాఠకులు ఎరుగుదురు.

ముఖ్యమంత్రిని ప్రజాసోషలిస్టు నాయకులు ఎమ్ రామారెడ్డి కైరమోన్ జస్టిస్ కొండయ్య ప్రభృతి కార్యదర్శి ఎస్-పి- గిరి గారలు కలిశారు.

పి.ఎస్.పి. నాయకుల అరెస్టు

ప్రజాస్వామిక మని విమర్శ

అహమ్మదాబాద్, జన 20

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద పి ఎస్-పి- నాయకులను జనరల్ పరిషత్తు కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గుజరాత్ సౌరాష్ట్రలోని ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గం తీర్మానించినది. ఈ అరెస్టు చేయబడినవారిలో పలువురు వచ్చే జనరల్ ఎన్నికలలో పోటీ చేసే వారున్నారట.

ఎన్నికలలో పాల్గొనేందుకుగాను అరెస్టు చేసినవారిని బొంబాయి ప్రభుత్వం విడిచిపెట్టడానికి భారత ప్రభుత్వం త్వరలో ఎలక్షన్ కమిషన్ తో సంప్రదించవలసిందిగా కార్యవర్గం కోరినది.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదని ఇందుకు తన అక్షేపణ తెలియచేయాలని తన అన్ని ఎస్.పి. కార్యవర్గం అదే

ర్డాన్‌కు ...క సహాయం

...అరబ్ రాజ్యాల యోచన

కైరో, జన 20

...అధ్యక్షులు కర్నల్ ...షాదీ అరేబియా రాజు సౌద్, ...సిరియా ...ప్రధాని అస్సాలిలో రెండవ సమావేశమైనారు.

...లో జోర్డాన్ ఉద్యోగాన్ని ...చి బ్రిటన్ ఇచ్చే వార్షిక ...న్నందు మిలియన్ పౌండ్ ...అరేబియా ...లు కలసి జోర్డాన్‌కు ఆర్థిక ...న్ని ఇచ్చే నిమిత్తం ఒక ...రాన్‌కి రావడానికై వీరు తమ ...కేంద్రీకరించారు.

...వారంరాత్రి వీరు ఒకగంట ...హస్య సమావేశాన్ని జరి ...తర్వాత జోర్డాన్‌కు ఆర్థిక ...న్ని ఇచ్చే విషయం సంప్రదించి తమ ప్రతిపత్తి వర్గాలకు ...రు.

...5/12/-కు ...డియారం

...మున్నిక కలిగి 20 పండ్ల ...టీతో బంగారు రేనుతో ...గ్యారంటీ కల రిస్టువాచి ...కావలిస్తే,

...వ్రాయండి:

...ఉచిత 1-2-0 అదనం

Watch Supplies

...H) Faridabad City-

దుర్ముఖి నం॥ పుష్య బ॥ నక్షత్రము
ము. 3 44 చిత్త. రా. 10 30
ఉ. శే. వ 8-20 వరకు
తె. వ. 4 11 మొ॥ 5-48 వరకు.

ఉత్తరం - దక్షిణం

పూర్వం రాకపోకల సాధనము లిన్నిలేవు. కాని అప్పుడు ఏకంగా ఆలోచించే వారము. కాని ఇప్పుడు అంతకంటె సంకుచితముగా వుంటున్నాం. స్వతంత్ర ద్రావిడనాడ్ కావాలంటున్నారు. ఐతే యోగి మాణిక్య వాచకము ఏమన్నాడూ? "దక్షిణాన వెలసిన శివుడు ప్రపంచానికంతా నాథుడు" తమిళ నాటి శక్తి, భారత శక్తి రెండూ ఏకమే. నేను ఉత్తరమునుంచి రాగా మీరూ నా మాటలను వింటున్నారు. దక్షిణమునుంచి యిప్పే ఉత్తరానికి ఎవరైనా వస్తే వారి మాటలు అక్కడ ప్రజలు ఆలకించగలరు.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3280
1957 జనవరి 22
మంగళవారము

కలకత్తా విశ్వవిద్యాలయ శతాబ్ద్యుత్సవాలు

కలకత్తా విశ్వవిద్యాలయ శతాబ్ద్యుత్సవాలకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారు ప్రారంభోత్సవము గావించిరి. స్వయముగా రాష్ట్రపతి యీ విశ్వవిద్యాలయము యొక్క పూర్వ విద్యార్థి యగుటవలన యీ ప్రారంభోత్సవమునకు ప్రత్యేకమైన ఔచిత్యము కలదు. మన దేశమునందలి విశ్వవిద్యాలయాలలో కలకత్తా విశ్వవిద్యాలయము మొట్టమొదటిది. కలకత్తా విశ్వవిద్యాలయము తరువాత మద్రాస్, బొంబాయి విశ్వవిద్యాలయాలు స్థాపితమైనవి. ఈ విశ్వవిద్యాలయాలయొక్క శతాబ్ద్యుత్సవాలుగూడ మరికొన్ని వారాలలో జరుగనున్నవి. రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ కలకత్తా విశ్వవిద్యాలయం యొక్క పూర్వ విద్యార్థి, ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ మద్రాస్ విశ్వవిద్యాలయం యొక్క పూర్వ విద్యార్థి. త్వరలో జరుగనున్న మద్రాస్ విశ్వవిద్యాలయ శతాబ్ద్యుత్సవాలలో ఉప రాష్ట్రపతి మరియు భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూగార్లు పాల్గొనుచున్నారు.

తమ కార్యాలయాలలో పని చేయుటకు ఇంగ్లీషు తెలిసిన ఉద్యోగులు కావలెనను అవసరమును పురస్కరించుకొని ఇంగ్లీషు భాషా వ్యాప్తివలన తమ సామ్రాజ్యము స్థిరముగా నుండగలదను సంకల్పముతో ఆంగ్ల విద్యా వ్యాప్తి కొరకు కలకత్తా, మద్రాస్, బొంబాయి విశ్వవిద్యాలయాలను యించుమించుగా కొన్ని వారాల వ్యవధిలో ఒకేసారి నూరు సంవత్సరాల క్రింద ఆంగ్ల పరిపాలకులు స్థాపించిరి. ఇంగ్లీషు పరిపాలన ఫలితముగా మన దేశములో అవాంఛనీయమైన పరిణామాలుకలిగి, మన విద్యావంతులు ఆంగ్ల మానస పుత్రులుగా తయారైనమాట సత్యమే. కాని చెడ్డలోపాటు చెప్పదగిన మంచికూడ మన దేశానికి ఆంగ్ల విద్యవలన చాల కలిగినది. ఆంగ్ల విద్య మనకు ఆధునిక ప్రపంచంతో సంబంధం కలుగజేసినది. ఈ విద్యయొక్క ఫలితముగనే మన దేశములో గాంధీ మహాత్ముడు, జవహర్ లాల్ నెహ్రూ, డా॥ రాజేంద్ర ప్రసాద్ గార్ల వంటి మహా నాయకులు, సి.వి. రామన్, జె. సి. బోస్, విశ్వేశ్వరయ్య, డాక్టర్ రాధాకృష్ణన్ వంటి విజ్ఞానవేత్తలు ఉద్భవించినారు. అంతర్జాతీయ రంగమున మనకు ఆంగ్ల విద్య అత్యంత లాభదాయకమైనది. అందుచేతనే యీ నాటికిని గూడ మన దేశములో ఆంగ్ల భాషను నిర్బంధంగా బోధింపజేయవలసిన ఆవశ్యకత స్పష్టముగా కనుపించు చున్నది. ఈ ఆవశ్యకతను విద్యావేత్తలు అందరు అంగీకరించియున్నారు.

భారతదేశమునకు స్వాతంత్ర్యమువచ్చిన తరువాత దేశంలోని పరిస్థితులయందు గొప్ప మార్పులు వచ్చినవి. ఈ మార్పులకు అనుగుణముగా యీనాడు మన విశ్వవిద్యాలయాలను, విద్యా విధానాలలో మార్పులను ప్రవేశపెట్టవలసి యుండును. కార్యాలయాలలో ఇంగ్లీషు తెలిసిన ఉద్యోగుల ఆవశ్యకత, దేశములో ఆంగ్ల మానసపుత్రులను సిద్ధము చేయవలసిన అవసరం విదేశ పరిపాలకుల ఆశయమై యుండెను. ఈనాడు అట్లుగాక ఉత్తమపౌరులను సిద్ధము చేయవలసిన ఆవశ్యకత, మనబాల, బాలికలయందు మరియు యువతీ, యువకుల యందుగల ప్రతిభను సంపూర్ణముగా వికసింపజేయవలసిన అవసరము నేటి ప్రభుత్వముయొక్క ఉద్దేశము. ఈ ఉద్దేశమునకు అనుగుణముగా మన విశ్వవిద్యాలయ చట్టాలలో, విద్యావిధానాలలోను, ప్రణాళికలలోను అవసరమైన మార్పులు చేయవలసిన ఆవశ్యకత కలదు.

రాష్ట్రపతి తమ ప్రారంభోపన్యాసమునందు ఉద్యోగాలు కావలెనను ఉద్దేశములో పట్టభద్రులు కావలసిన అవసరము లేదనియు, సరియైన వారు విజ్ఞానోపార్జన దృష్టిలో విశ్వవిద్యాలయాలలో ప్రవేశించవలెననియు ఆదేశించినారు. ఈ ఆదేశము చాల సమంజసమైనది. విశ్వవిద్యాలయాలు యీ ఆదేశము అమలుజరుగునట్లు తమ వ్యవస్థను రూపొందించుకొనవలెను. కాని- ఒక సంగతి. ఉద్యోగాలకు, ఉద్యోగాలలో అభివృద్ధి, డిగ్రీలు అనివార్యమైనప్పుడు, ఉద్యోగాలు కావలెను ఉద్దేశంతో యువతీ, యువకులు విశ్వవిద్యాలయాలలో అసంఖ్యాకముగా ప్రవేశించుట తప్పదు. అందుచేత పట్టభద్రులు ఉద్యోగాలకు డిగ్రీలు కావలెనను ప్రభుత్వ నియమావళిలో మార్పుజరుగనంతవరకు రాష్ట్రపతి ఆదేశము నెరవేరుటలో ఆచరణరీత్యా చిక్కులు కలవు. ఈ విషయమై విచారణచేసి, నివేదికను సమర్పించుటకు భారతప్రభుత్వము ఒక కమిటీని నియమించియుండెను. ఆ కమిటీ నివేదికమీద భారత ప్రభుత్వం యేమినిర్ణయము తీసికొనినదో తెలియదు.

నూరు సంవత్సరాల వయస్సును పూర్తిచేసి, జాతి నిర్మాతలను ఎందరినో సిద్ధము చేసి, దేశ సేవకు సమర్పించిన కలకత్తా విశ్వవిద్యాలయము ఇక ముందు లోడి విశ్వవిద్యాలయాలలోపాటు నేటి జాతి యావనరాలకు అనుగుణంగా ఉత్తమ పౌరులను, విజ్ఞాన వేత్తలనుసిద్ధముచేసి నవభారత నిర్మాణమునకు మార్గదర్శకము కాగలదని ఆశించుచున్నాము.

జనరల్ శ్రీనగేశ్ ఆగమనం

హైదరాబాద్, జనవరి 21

భారత సర్వసేనాని జనరల్ ఎస్. ఎం. శ్రీనగేశ్ నిన్న సాయంత్రము రెండురోజుల అధికారపర్యటనపై నగరానికి వచ్చారు. ఆయన రావలసిన విమానం యాంత్రికంగా కొద్ది సేపు ఆలస్యమైనందు వల్ల జబల్‌పూర్‌లో ఆగి తిరువనంతపురం రావడంవల్ల ఆయన కాస్త గంటలు ఆలస్యమైంది. ఆయన గవర్నర్ అతిథిగా రాజభవన్‌లో బసచేశారు.

రేపు జనరల్ శ్రీనగేశ్ తిరుమలగిరి, గోల్కొండల్లోని సైనిక స్థావరాలను పరిశీలిస్తారు.

ఎల్లిలోతంలో శ్రీనగేశ్ కనపడనిరోజు నుండి విరమించిన పిల్లుట హైదరాబాద్‌లో పర్యటనను ఉద్యోగుల కళాశాలకు ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. నేడాయన ఆకళాశాలను సందర్శించి 'సైనికులకు విద్యనేర్పించడం' భవనాన్ని సందర్శించారు.

పార్టీల ఏజంట్లు ఇచ్చేగుర్తు చీట్లు

నినాదాలు ఉండరాదని ఎన్నికల కమిషన్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 21

పోలింగ్ సమయంలో అయా పార్టీలకు పక్షాల ఏజంట్లు ప్రచారకులు తమ పక్షాల, నినాదాలుగల చీటీలను ఓటర్లకు పంచడం కూడదని ఇక పోలింగ్ స్టేషన్ ఆవరణలో ఎన్నికల ప్రచారం జరిపినట్లే అవుతుందనీ అది చట్టవిరుద్ధమనీ ఎన్నికల కమిషన్ నిన్న ఒక ప్రకటనచేసింది.

ఏజంట్లు ఇచ్చేగుర్తు చీటీ మీద పోలింగ్ స్టేషన్ నీరియల్ నంబరు, ఓటర్ల జాబితాలో ఆ ఓటరు నీరియల్ నెంబరుతప్ప ఇంకేమీ ఉండరాదని యీ ప్రకటనద్వారా స్పష్టపరచబడింది. ఒకవేళ ఆ చీటీమీద అభ్యర్థికి చెందిన పార్టీపేరు, దానికి కేటాయించిన ఎన్నికల గుర్తు ఉన్నా ఆక్షేపణ ఉండదు. అంతేగాని నినాదాలు, అభ్యర్థి పాటలు, విజ్ఞప్తి వాక్యాలు ఏమీ ఉండకూడదు.

(యు. పి. ఐ.)

జాతీయ ఐక్యత, క్రమశిక్షణ

లేనిదే దేశం అభివృద్ధి చెందదని శ్రీ నెహ్రూ

బొంబాయి, జన 21

పరిధాన సైనికుల నేటి ఉదయం ఢిల్లీకి బైలుదేరి వెళ్ళడానికిముందు సముద్రతీరపట్టణం పరేడ్‌ను పరిశీలించి సాయిధాదళ వందనాన్ని స్వీకరించారు.

కాను ఈ నగరాన్ని అనేకసార్లు సందర్శించినా సముద్రతీరపట్టణం దర్శించే అవకాశం కలుగలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

శిక్షణపొందిన తరువాత కేడెట్లు సాయిధాదళంలో చేరినా, చేరకున్నా వారు పొందిన శిక్షణ వారికి చాలా సహాయపడగలదని శ్రీ నెహ్రూ అన్నారు. జాతీయ ఐక్యత, క్రమశిక్షణ లేనిదే ఏ దేశమూ అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు.

చర్చిల్‌కుమార్తెకు బ్రిటిష్‌రక్షణమంత్రి విడాకులు

లండన్, జనవరి 21

మాజీ బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ కుమార్తె డయానా, ఆమె భర్త అయిన నూతన బ్రిటిష్ రక్షణమంత్రి డంకన్ సాండిస్ విడిపోయినట్లు 'సండే స్టాండర్డ్' పత్రికలో పేర్కొన్నారు.

కాను తనభర్తతో పేరుపడిఉంటున్నట్లు డయానా సాండిస్‌యే చెప్పినట్లు ఆపత్రిక వ్రాసింది- ఆ యిరువురి విడాకుల విషయంలో యింకా ఎట్టి నిర్ణయమూ జరగలేదని ఆమెఅన్నది.

యాభూత్‌పూరాలోని భర్నవటల్ హిందీపాఠశాలలో హిందీ విద్యార్థుల సంఘ ఆధ్వర్యంలో వక్తృత్వ మరియు వ్యాసరచనపోటీలు విద్యార్థులకై ఈనెల 24 వ తేదీ సాయంత్రం 6 గంటలకు జరుగుతవి. ఈపోటీలలో చేరదలచినవారు 22 వ తేదీలోగా నిర్వాహకులకు తెలియజేయవలెను.

విజయవాడ రేడియో స్టేషన్ పవర్ హెచ్చింపు

ముఖ్యమంత్రిచే 20 కిలోవాట్ల మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్‌కు ప్రారంభోత్సవం

విజయవాడ, జన 21

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న యిక్కడ విజయవాడ రేడియో స్టేషన్‌లో కొత్తగా నిర్మించబడిన 20 కిలోవాట్ల మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్‌కు ప్రారంభోత్సవం చేశారు.

లోగడ ఉపయోగించే 1 కిలో వాట్ ట్రాన్స్‌మిటర్ తొలగించబడటం అందుచేత పరిధులోపల ఉద్యోగాలకు డిగ్రీలు కావలెనను ప్రభుత్వ నియమావళిలో మార్పుజరుగనంతవరకు రాష్ట్రపతి ఆదేశము నెరవేరుటలో ఆచరణరీత్యా చిక్కులు కలవు. ఈ విషయమై విచారణచేసి, నివేదికను సమర్పించుటకు భారతప్రభుత్వము ఒక కమిటీని నియమించియుండెను. ఆ కమిటీ నివేదికమీద భారత ప్రభుత్వం యేమినిర్ణయము తీసికొనినదో తెలియదు.

నూరు సంవత్సరాల వయస్సును పూర్తిచేసి, జాతి నిర్మాతలను ఎందరినో సిద్ధము చేసి, దేశ సేవకు సమర్పించిన కలకత్తా విశ్వవిద్యాలయము ఇక ముందు లోడి విశ్వవిద్యాలయాలలోపాటు నేటి జాతి యావనరాలకు అనుగుణంగా ఉత్తమ పౌరులను, విజ్ఞాన వేత్తలనుసిద్ధముచేసి నవభారత నిర్మాణమునకు మార్గదర్శకము కాగలదని ఆశించుచున్నాము.

కొత్త ట్రాన్స్‌మిటర్ వలన విజయవాడ స్టేషన్ కార్యక్రమాలు ఆంధ్రదేశంలోని చాలాభాగాలకు వినబడుతాయి

ఈ నూతన ట్రాన్స్‌మిటర్ ఇప్పటికి 15 మైళ్ళదూరంలోఉన్న నందిగామలో నెలకొల్పబడింది. విజయవాడ స్టేషన్ శక్తిని హెచ్చించినందుకు శ్రీ సంజీవరెడ్డి కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి డా॥ బి-వి- కేస్కార్‌ను అభినందించారు.

హైదరాబాద్ స్టేషన్ శక్తినికూడ హెచ్చించి కర్నూలు, విజయనగరములలో కొత్తస్టేషన్లను నెలకొల్పడానికి త్వరలో భారత ప్రభుత్వం తనపరిశీలనకై ఒకనివేదిక పంపగలదని ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

డా॥ కేస్కార్ సందేశం

ఈ ప్రారంభోత్సవానికి హాజరుకాలేకపోయిన డా॥ కేస్కార్ హాజరుకాలేకపోయినందుకు చింతిస్తూ ఒక సందేశంలో దేశంలోని బ్రాడ్‌కాస్టింగ్ విభాగ అభివృద్ధిలో ఈ నూతన ట్రాన్స్‌మిటర్ ఒకమైలురాయి అని పేర్కొన్నారు.

వచ్చే సంవత్సరం మరో శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్‌ను హైదరాబాదులో నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదనీ, అదీ విజయవాడ స్టేషన్‌కాలని మొత్తం ఆంధ్రప్రదేశ్ అవసరాలన్నీ తీర్చగలదనీ డా॥ కేస్కార్ పేర్కొన్నారు- దీనితో కాను హైదరాబాద్‌నుగాని విజయవాడనుగాని వినలేకపోయినవారు త్రోతంనుండి వస్తున్న ముఖ్యమైన కార్యక్రమాలు తొలగిపోగలవు

ఈ రెండు ముఖ్యమైన ట్రాన్స్‌మిటర్లను నెలకొల్పిన తరువాత రేడియో కార్యక్రమాలుకూడ విస్తరించగలవని డా॥ కేస్కార్ వివరించారు.

వచ్చే ఐదేండ్లలో కొన్ని పవర్ స్టేషన్లను నెలకొల్పాలి

అప్పుడే ఇండియా ఆధునిక ప్రపంచలోని స్థానాన్ని నిలుపు కొంటుందని డా॥ భాభా

బొంబాయి, జనవరి 21

మనం ఆధునిక ప్రపంచంలో స్థానాన్ని మరింత కోల్పోకుండా ఉండాలంటే మన పవర్ రియాక్టర్లకొరకు ప్లాటినంను ఉత్పత్తిచేసే ఆటమిక్ పవర్ స్టేషన్లను కొన్నిటిని వచ్చేఐదేండ్ల లోపుగా నెలకొల్పాలని భారత ప్రభుత్వ అణుశక్తి కమీషన్ అధ్యక్షుడు డా॥ హెచ్. జె భాభా నిన్న ట్రాంబేలో ప్రధాని నెహ్రూ అణుశక్తి రియాక్టర్‌కు ప్రారంభోత్సవం చేసినసమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈసమర్యలిస్టు ప్లానింగ్ కమీషన్ మరియు భారత ప్రభుత్వంలోని యితర మంత్రాంగాలతో సంప్రతించినతరువాత అణుశక్తిశాఖ పనిచేస్తుందని డా॥ భాభా అన్నారు. ఈ విషయంలో వచ్చేకొద్దిరోజులలో కొన్ని నిర్ణయాలను గైకొనగలమని ఆయనన్నారు

అణుశక్తిశాఖను పెంపొందించడంలోని ఆశయం అణుశక్తిని అభివృద్ధి చేయడమేనని డా॥ భాభా అన్నారు ఎలక్ట్రిక్ శక్తిరూపంలో దాన్ని పెంపొందించి వ్యవసాయం, పేదరికనిర్మూలం, పరిశ్రమ, వైద్యరంగాలలో దాన్ని వినియోగించాలని సంకల్పిస్తున్నట్లు అయనన్నారు. పారిశ్రామిక రంగంలో పరిపూర్ణ అణుశక్తి కార్యక్రమానికి అవసరమైన అన్ని వస్తువులనీ ఉత్పత్తిచేయడమే తమ సంకల్పమని ఆయనన్నారు. దక్షిణ దేశంలోని అల్వాయిలో ఒక యంత్రాగారాన్ని నెలకొల్పాలని సంకల్పించబడిందని అయనన్నారు.

ఇంకనూ అణుశక్తిసంకల్పించిన యితర కార్యక్రమాలాపాలను డా॥ భాభా వివరించారు.

తుపాకి కాల్పులవల్ల ఇద్దరికి గాయాలు

హైదరాబాద్, జనవరి 21

కడపజిల్లా అంబకపల్లిగ్రామంలో జనవరి 15 వ తేదీన రెండుపక్షాల మధ్య జరిగిన కొట్లాటలో ఇద్దరికి తుపాకి కాల్పులవల్ల గాయాలు అయినవి- రెండుపక్షాలవారు తుపాకులను కాడారట

27 మంది హరిజనుల అరెస్టు

కాకినాడ, జనవరి 21

ఉద్యమనిషేధాజ్ఞ ఉల్లంఘిస్తున్న వారిని పట్టుకొనుటకై ఈనెల 9 వ తేదీన ఎస్పీ పార్టీకి చెందినవారి సమక్షంలో వారిలో హరిజనులు పూర్ణజాడిగడం అందుపోలీస్ నిలిచిన స్వెటర్ వెంకటరత్నం మరణించడం మరికొందరు గాయపడటం పూర్తకులను విచారణమే ఈ సందర్భంలో పోలీసులు 27 మంది హరిజనులను అరెస్టుచేశారు.

సెహ్రూఅనంతరం ఎవరు

ఆ ప్రశ్నతో ఎవరూ గాభరా పడరాదనీ తాను ఆరోగ్యంగానే ఉన్నాననీ ప్రధాని

బొంబాయి, జనవరి 21

"నెహ్రూ) అనంతరం ఎవరు?" అనే కొన్ని వర్గాలలో వస్తున్నదని పత్రికలలో వస్తున్న ప్రశ్నను ప్రధాని నెహ్రూ) నిన్న తీవ్రంగా ఖండించారు- అట్టి ప్రశ్నను లేవదీయడం తగదని నెహ్రూ) అయనన్నారు.

నిన్న సాయంత్రం చౌపాటీలో బహిరంగసభలో ప్రసంగిస్తున్న శ్రీ నెహ్రూ) ఈ సందర్భంలో కొన్ని వార్తాపత్రికలకు వ్రాయబడిన వత్తరాలను కాను చూచాను అన్నారు- కేవలం మంచిగా పోయి ప్రశ్నలే అట్టి ప్రశ్నలలో నిలుగున్నవారికాని అయనన్నారు.

తన శత్రువులు, కాను అంటే కట్టకట్టాడు ఈ ప్రశ్నను లేవదీస్తూ వచ్చారని శ్రీ నెహ్రూ) అన్నారు. వారు మాత్రమే "నెహ్రూ) తరువాత ఎవరు?" అనే అంశంపై ఆలోచిస్తున్నారు.

కానుగాని, మరెవ్వరుగాని తమ శక్తిని సమాధానం చెప్పలేరని శ్రీ నెహ్రూ) అన్నారు- జ్యోతిష్యులు కూడ కచ్చితంగా ఈ అంశాన్ని గుర్తించి చెప్పలేరు.

శ్రీ నెహ్రూ) నవ్వుతూ యిలా అన్నారు

"నెహ్రూ) తరువాత ఎవరు? అనే విషయమైనాభరాతకరండి. నెహ్రూ) అంత బలహీనంగా లేడు- అతడు చాల ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నాడు తన పని నిర్వహిస్తున్నాడు- పని చేస్తుండగా కాను బలహీనుడని అన్నవడరాదనే నెహ్రూ) భావిస్తున్నాడు- అన్నివుండంపైనకి మరణించడం అనే ఆలోచనే యిచ్చగించడంలేదు చనిపోయే క్షణం వరకూ పనిచేయడమే నా లక్ష్యం"

లేఖావళి

'ఆంధ్ర ప్రదేశ్' మాసపత్రిక

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సమాచార పౌరసంబంధ శాఖ ప్రచురించే మాసపత్రిక 'ఆంధ్ర ప్రదేశ్' రాష్ట్ర ప్రగతికి సంబంధించిన వివిధ విజ్ఞాన విశేషాలతో ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నదని చెప్పుట అతిశయోక్తి కాజాలదు కాని ఈ పత్రిక ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ భాషలలో మాత్రమే ప్రచురించబడుచున్నది- కాని జాతీయ భాషయైన హిందీలో ఇది వెలువరించబడుటలేదు. ఇందుకు గాలిపూరా సాహిత్య అకాడమీవారు ప్రత్యేకాభిప్రాయాన్ని ప్రకటిస్తూ, జాతీయ భాషయైన హిందీని ఎల్లవేళ నిర్లక్ష్యం చేస్తూ వస్తున్న ప్రభుత్వం జాతీయ సమైక్యతకు దోహదపడే ఈ పత్రికను హిందీలో ప్రచురించి ఉపకరించుటకు అభ్యర్థిస్తూ వ్యక్తంచేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి దీనిని హిందీలోనూడా వెలువరించి జాతీయ భాషా వ్యాప్తికి దోహదం చేయాలని ఎకాడమీ వాంఛ.

ఇట్లు
సి. కృష్ణమాచారి
కార్యదర్శి,
సాహిత్య అకాడమీ.

గాలిపూరా
21-1-1957

ఫుడ్ రిలీఫ్ అసోసియేషన్ ఉద్యోగుల సంఘం

కార్మిక మంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జన 21

కొన్నిలక్షలమంది పాల్గొన్నారు హైదరాబాదు ఫుడ్ రిలీఫ్ అసోసియేషన్ ఉద్యోగుల సంఘం (బి ఎన్-టి-యూసి-) నకి 19 వ తేదీ సాయంత్రం కార్మిక వాణిజ్య పరిశ్రమల మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

బి-ఎస్-టి-యు-సి- హైదరాబాదు శాఖ అధ్యక్షులు టి- అంజయ్య తమ స్వాగత వ్యాసంగంలో హైదరాబాద్ ఫుడ్ రిలీఫ్ అసోసియేషన్ ఉద్యోగులు కొనియాడుతూ ఉపయోగపడే సేవలనందిస్తున్నారని వీరు ఒకసంఘంగా సంఘటితమవుతున్నారంటే, దానికి కారణం తమ హక్కులను యజమానులచేత గుర్తింపజేయడంలోనే కాక మానులలో మంచి సంబంధాలనేకలిగి ఉన్నారని తెలిపారు.

ఈ సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి శ్రీ బి-వి- రాజు సహకార సంస్థలు, ప్రెడ్ యూనియన్లు సాంఘిక సంక్షేమ సాధనకు వ్యవసాధనాలుగా ఉపయోగపడగలవని, ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను నిరోధించడానికి ప్రభుత్వం చేయదగిన కృషి చేస్తున్నదని అన్నారు. కార్మిక పరిస్థితిని ప్రస్తావిస్తూ కార్మికులు బిక్షగాళ్ళుగాఉండాలని, యజమానులతో సమాన్యాయ సంబంధాలను కలిగిఉండాలని అంతా జాతి అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

యూనియన్ వ్యవస్థాపక కార్యదర్శి బసాపుద్దీన్ తమ నివేదికను చదివారు.

హిమాయత్ నగర్‌లోని ఉర్దూహాలులో జనవరి 27 వ తేదీ సాయంత్రం 4 31 గంటలకు ఉర్దూ టెక్నికల్ సర్వీసెస్ జరుగుతుంది అందు ఫజలుర్ రహమాన్ ఈ మధ్య జర్మనీలో జరిగిన ఆసియా రచయితల మహాసభల్లోపాల్గొని ప్రసంగిస్తారు.

తమిళ కాంగ్రెస్ పునిత సంఘం

అరసు కజగమ్‌లో ఎన్నికల ఒప్పందాలు

మద్రాసు, జనవరి 20

ఇటీవల తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ జరిపి అంతరంగిక స్పర్థల కారణంగా త్యజించిన నాయకులు తమిళనాడ్ కాంగ్రెసు పునరుద్ధరణ సంఘములను నెలకొల్పి రానున్న జనరల్ ఎన్నికలలో యీ పునరుద్ధరణ సంఘం అరసు కజగమ్ పార్టీతో ఒప్పందాలు చేసుకొనడానికి సన్నాహం చేస్తున్నారు. తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ నుండి వైదొలగినవారిలో ముఖ్యులు శ్రీయుతులు కె. ఎస్. కె. కృష్ణారెడ్డియార్, [టి.సి.సి. మాజీ అధ్యక్షులు] ఎల్. ఎస్. కరయలార్, జి. జి. కృష్ణమూర్తి, ఎస్. ఎస్. మరిస్వామి గార్లు కలరు.

వీరు రెండు రోజులనుండి అరసు కజగమ్ నాయకులైన శ్రీ ఎం. పి. శివజ్ఞాన గ్రామణితో ఎన్నికల ఒప్పందాల పై చర్చలు కొనసాగిస్తున్నారు.

ఇరు పార్టీల ఒప్పందాల అనంతరం ఆయా నియోజక వర్గాలలో ఏయే వ్యక్తులను ఎన్నికలలో పోటీ నిమిత్తం నియుక్తం చేయాలను విషయంపై సంప్రదింపులు జరుగుతారని తెలుస్తున్నది.

అంబేద్కర్ మృతిపై విచారణ

భారత ప్రధానికి అభ్యర్థన

బొంబాయి, జన 20

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ మృతిలో ఏదో నిగూఢమైన రహస్యం ఉండి ఉండవచ్చునని ఇతని అక్కస్మాత్ మరణాన్ని ప్రభుత్వం విచారించాలని కోరుతూ శ్రీ థానా నివాసి ఒక మెమొరాండం ఇక్కడ అందచేసుకున్నది.

నేటి ఉదయం కాంగ్రెస్ విమానాశ్రయంలో డాక్టర్ అంబేద్కర్ అనుయాయులు ప్రధాని నెహ్రూను కలుసుకొని అయనకు ఈ మెమొరాండాన్ని అందివ్వ ప్రయత్నించారు. స్వయంగా వారు నెహ్రూను కలియటకు వీలు లేకపోవడంవల్ల బొంబాయి గవర్నర్ సైనిక కార్యదర్శి ద్వారా నెహ్రూకు దానిని అందచేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ఫార్మసీల సంఘం

ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో వార్షిక సభ

విజయవాడ, జనవరి 20

ఆంధ్ర రాష్ట్ర ఆయుర్వేద ఫార్మసీల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఇక్కడ గత శుక్రవారం సమావేశమై ఈ సంస్థ పేరును ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద ఫార్మసీల సంఘంగా మార్చినది.

దీనివార్షిక సమావేశాన్ని ఫిబ్రవరిలో హైదరాబాద్ నగరంలో జరపడానికి తీర్మానించబడినది. ఔషధాల తయారు చేయడానికి ఆయుర్వేద ఫార్మసీలకు సర్టిఫికేట్ మరియు గుర్తు పొందుటకు ప్రభుత్వాన్ని కోరనైనది. సుద్యని చేయడం అనులో ప్రభుత్వానికి సహకరించడానికి ఈ సంఘం తీర్మానించినది.

సంస్కృతభాషా ప్రచారిణి సభ

తొలి వార్షికోత్సవ సభలో జస్టిస్ భీమశంకరం సూచన

హైదరాబాద్, జన 21

సంస్కృతభాషా ప్రచారిణి సభ తొలి వార్షికోత్సవాలకు గత సాయంత్రం శ్రీనివాస బాలాజీ భవన్‌లో అధ్యక్షత వహిస్తూ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జస్టిస్ శ్రీ భీమశంకరం దేశం స్వాతంత్ర్యాన్ని పొందినతరువాత సంస్కృతభాష అభివృద్ధికి కృషి చేయబడుతున్నా ఇంకా దాని పరిస్థితి చెప్పదగినంతగా అభివృద్ధి కాలేదని సంస్కృతాన్ని ఉద్ధరించడానికి ఇంకా చేయవలసినది చాలా కలదని పేర్కొన్నారు.

"సంస్కృతభాష మన సంస్కృతీ సాంప్రదాయాలకు మూలం. హిందూసమాజం ఉన్నంత వరకు దానికి ఎట్టి ప్రమాదంలేదు. పూర్వం కూడా సంస్కృతం ప్రజా సామాన్య భాషకాదు. దానిని కొన్ని వర్గాలు ప్రోత్సహించి అభివృద్ధిపరచవలసివుంటుంది. నేను మన సం-సంస్కృతంలోగల అమూల్య విజ్ఞానసంపదను ప్రాంతీయ భాషలలోకి అనువదించుకోవాలి" సంస్కృత పునరుజ్జీవనానికి దోహదమివ్వాలి అని వివరించారు.

విశ్వనాథశాస్త్రిగారు సంస్కృతంలో సన్మాన పత్రాన్ని చదివారు. సంస్కృతభాషాప్రచారిణీసభ కార్యదర్శి బి-వి సుబ్బారాయుడు సభ నివేదికను చదివి వినిపించారు

విద్యార్థులలో క్రమ శిక్షణ

లంచగొండితనంతో నీతి, క్రమశిక్షణ లోపించిన సమాజంలో సాధ్యపడదని దివేటియా

నూరత్, జన 21

గుజరాత్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శ్రీ జాచ్-బి దివేటియా యిక్కడొక కొత్త విద్యార్థి భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ మొత్తం సమాజమంతా లంచగొండి తనంలో మునిగి క్రమశిక్షణ, నీతి లేకపైన ఉండగా విద్యార్థులలో క్రమశిక్షణను సాధించడం అసాధ్యమని అన్నారు.

మన సంఘ వాతావరణం మారితే విద్యార్థి లోకంలో మార్పు దానంతటదే వస్తుందని ఆయనన్నారు.

దేశంలోని యితరులు తమ నుండి నేర్చుకొనే విధంగా పరిపూర్ణమైన క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు ఉద్బోధించారు. (యు.పి.ఐ)

ప్రీయూనివర్సిటి కోర్స్

ఆర్టు విద్యార్థులకు 'జనరల్ సైన్సు'లో గల ఇబ్బంది

హైదరాబాద్, జనవరి 20

ప్రీయూనివర్సిటి కోర్స్ (ఆర్టు) విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ సూరి భగవంతంగారికి రాయబారం పెట్టి తమకు పాఠ్యభాగంగా చేయబడిన జనరల్ సైన్సు పరీక్షలో గల ఇబ్బందుల త్వరలో నివారించుకొనగలరు.

విద్యార్థుల ప్రతినిధి ఒకరు ఇలా తెలిపారు: ఆర్టుస్ విద్యార్థులకు సైన్సు అంటే కొంత కొరకరాని బడనదిగా ఉంటుంది. అందులో ప్రిన్సిపుల్ చేయబడిన కోర్సు చాలా టఫ్‌గా ఉన్నది. జనరల్ సైన్సు పేపర్ చాలా అలస్యంగా అచ్చైనది. విశ్వవిద్యాలయ అధ్యక్షులకి మరు విన్నవించుకోయే పిటీషన్‌పై సంతకాలు సేకరించబడినవి.

ఢిల్లీకి ప్రధాని ప్రయాణం

బొంబాయి, జన 21

నగరంలో ఒక రోజు తీరికలేని కార్యక్రమంలో పాల్గొన్న తరువాత ప్రధాని నెహ్రూ నేటి ఉదయం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

రాజభవనంనుండి బయలు దేరిన శ్రీ నెహ్రూ ముందుగా బంద్రాలో నిర్మితమౌతున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా ఆజాద్‌కలాం ఆజాద్ సోదరిని చూశారు.

గవర్నర్ శ్రీ ప్రకాశ్‌తో కలసి 9-15 గంటలకు కాంగ్రెస్ విమానాశ్రయానికివచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్‌తో కొంత సేపు మాట్లాడి 9-35 గంటలకు విమానం ఎక్కి ఢిల్లీకి బయలు దేరారు.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ మరియు నెహ్రూకు పరిచయం చేయగా పరిహాస్యపు చిరునవ్వు నవ్వి ప్రధాని అడిగి తెలుసుకొన్నారు.

ఆహార ధాన్యాల దిగుమతులు

జనవరి నెలలో భారతదేశంచే కొత్తఢిల్లీ, జనవరి 20

ఈ నెలలో భారతదేశానికి 182375 టన్నుల గోధుమ 63532 టన్నుల బియ్యం కెనడాలో కాగల పని అందనాయెయనడినది. డిసెంబరు నెలలో 75813 టన్నుల బియ్యం రాగలవు.

8395 టన్నుల అమెరికన్ బియ్యాన్ని తీసుకొని నిన్ననే ఒక నౌక బొంబాయి రేవుకు చేరినది. ఇంతకు క్రితం వచ్చిన స్టీనాక్ 9357 టన్నుల బియ్యాన్ని తెచ్చినది. మరో 20వేల టన్నుల బియ్యాన్ని తీసుకొని కొచ్చిన్ రేవుకు ఈ నెలలో రెండు నౌకలు రానున్నాయి. జనవరి 25వ తేదీన 7200 టన్నుల చైనా బియ్యం భారతదేశానికి చేరనున్నది. 18834 టన్నుల అమెరికన్ గోధుమ 26551 టన్నుల ఆస్ట్రేలియా గోధుమ ఈ వరకే ఈ నెలలో వచ్చినది.

దారిద్ర్యనిర్మూలనకు వాణిజ్యవర్గాల సాయం

అవసరమని రాష్ట్రపతి అభ్యర్థన

కలకత్తా, జన 20

ప్రజల దారిద్ర్య నిర్మూలనకు దేశ అభివృద్ధికి పారిశ్రామిక పెట్టుబడి వాణిజ్య వర్గాలవారు కృషి సంతుష్టం కావలసి వుంటుందని భారతరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాదు ఇక్కడ తెలిపారు.

ఇండియన్ చేంబర్ ఆఫ్ కామర్స్ "ఇండియా ఎక్స్‌ఛేంజ్" భవనంలో అధ్యక్షులకి సన్మానాన్ని జరిపినది.

డాక్టర్ ప్రసాదును ఆహ్వానిస్తూ చేంబర్ అధ్యక్షులు కేశవ ప్రసాదు గోయంకా ప్రజల దేశాన్ని కిరిసంపదలతో తులతూగేలా అభివృద్ధిపరచి ఆర్థిక పటిష్టతను సాధించడానికి కంకణ బద్ధులయినారని తాలా సంవత్సరాలనుండి దారిద్ర్యాన్ని వ్యాధులను నిర్మూలించడానికి కృషి జరుగుతున్నదని, దేశోపునర్నిర్మాణమనే ఈ మహాత్తర కృషిలో ప్రభుత్వానికి వాణిజ్య వర్గం సంపూర్ణ సహాయసహకారములు ఇవ్వగలదని అన్నారు.

డాక్టర్ ప్రసాదు సమాధానమిస్తూ చేంబర్ సభ్యుల కలుపడం తమకు సంతోషకరంగా ఉన్నదని, సుసంపన్నంగా దేశాన్ని రూపొందించడంలో సమాజంలో ప్రధానవర్గమైన మీరు కృషిచేసి దారిద్ర్యం పూర్తివిషయంగా చేయగలరని ఆశిస్తున్నామని తెలిపారు. నేడు కాపలిసేదల్లా ప్రజాసేవ అరేబుక్ మనముందు ఎన్నో మార్గాలు ఉన్నాయి అని అన్నారు.

పాత కొత్తల మేలికలయిక

జీవితంలో సమత్వ సాధనకు అవసరమని ప్రధాని నెహ్రూ

బొంబాయి, జన 21

జీవితంలో సమత్వాన్ని సాధించడానికి గతంలోని విలువలని ప్రస్తుత విలువలని సమీకరించాలని ప్రధాని నెహ్రూ నిన్న యిక్కడ తెలిపారు. ఎలిఫెంటా, స్విమ్మింగ్‌పూల్ రియాక్టర్‌ల సమీకరణవల్లనే జీవితంలో సరియైన సమత్వం సాధించబడుతుందని అయనన్నారు.

నిన్న యిక్కడ అణుశక్తి యంత్రాలాంగానికి ప్రారంభోత్సవం చేసిన ప్రధాని నెహ్రూ ఎలిఫెంటా, అటామిక్ రియాక్టర్‌లలో చేసిన నిర్మాణం చేసినా జీవితంలో ఒకముఖ్యాంశాన్ని కోల్పోవడం అవుతుందని ప్రజలకు హెచ్చరిక చేశారు.

ఇండియాకు నేపాలీ పరిశీలకులు

ఎన్నికల ప్రచారపద్ధతుల పరిశీలన

కాట్మండు, జనవరి 21

భారతదేశంలోని జనరల్ ఎన్నికల్ని పరిశీలించడానికి నేపాలీ ఎన్నికల అధికారులు కొందరు ఇండియాకు బయలుదేరి వెళ్ళారు. నేపాలీ ఉద్యోగులు రెండు బృందాలుగా విడిపోయి ఒక బృందం పాట్నాలోనూ, మరో బృందం లక్నోలోనూ ఉంటూ వివిధ ప్రదేశాలలో పర్యటిస్తారు.

నేపాల్ ఎన్నికల కమీషనర్ సుబర్న షంషేర్ తన భారతదేశ పర్యటనను ప్రారంభించారు.

నేపాల్ జనరల్ ఎన్నికలు భారతదేశం ఎన్నికలు పూర్తయిన అరు మాసాలకు అక్టోబర్ మొదటి వారములో ప్రారంభ మౌతాయి. ఎన్నికల ఉద్యమాన్ని పరిశీలించే నిమిత్తం వివిధ నేపాలీ పార్టీలకు చెందిన కొంతమంది రాజకీయ కార్యకర్తలు ఎన్నికల సమయంలో భారతదేశంలో పర్యటిస్తారు. ఎన్నికల ఉద్యమంలో పాటించే ప్రచార పద్ధతుల్ని నేర్చుకొంటామని కొన్ని భారతరాజకీయ పక్షాలకు వాగ్దానం చేశారు.

గ్రామనాయక శిక్షణ శిబిరం

మహబూబ్‌నగరం, జనవరి 20

జనవరి 22 నుండి 25 వరకు జేర్లా గ్రామంలో గ్రామనాయక శిక్షణ శిబిరం నిర్వహించబడగలదు.

త్యాగబ్రహ్మ మహోత్సవం

సంగీత ప్రపంచంలో త్యాగరాజు విశిష్టతనుగూర్చి పళోంమంత్రి ప్రశంస

సికింద్రాబాద్, జన 21

దక్షిణప్రదేశ్‌ను సాధించగలిగినా కేరళపోయినా సంగీతరంగానికి చెందినంతవరకు మాత్రం దాలాకాలం నుండి దక్షిణప్రదేశ్ మనకు కలదు అని పాలాంమంత్రి పి. గోపాలరెడ్డి జమ్మడపోలులో 'త్యాగబ్రహ్మ మహోత్సవ' సమావేశంలో పేర్కొన్నారు. సమావేశానికి డాక్టర్ కారంగా కార్యదర్శి అధ్యక్షత వహించారు.

"కర్నాటక సంగీత ప్రాశస్త్యాన్ని ప్రపంచమంతా గుర్తించినది, త్యాగరాజోత్సవాల దక్షిణాది రాష్ట్రాలే కాకుండా అంతటా జరుపుకొంటున్నారు. కర్నాటక సంగీతప్రపంచంలో త్యాగరాజు పేరు వారి కృతులు అత్యున్నతాన్ని ఆక్రమించినవి. త్యాగరాజు గాంధర్వ కళ త్యాగరాజు గొప్పదనం భక్తుడు గంగానది ఒడ్డున త్యాగరాజు కృతులు, కీర్తనలు భగవత్పూజకు వినియోగపడుతున్నాయి" అని గోపాలరెడ్డి గారు అన్నారు.

మద్రాసు కన్నా హైదరాబాద్ కూడా కర్నాటక సంగీతానికి కేంద్రం కావాలని ఆకాంక్షించారు.

మహబూబ్‌నగరం దళితజాతి సంఘం

లేదనేవార్త ఖండన

హైదరాబాద్, జనవరి 21

డా॥ బాగన్న ఎం-ఎల్-సి-యిలా వ్రాస్తున్నారు:

"17-12-56 తేదీన ఆంధ్రజనకలో యిచ్చిన సంయుక్త ప్రకటనలో మహబూబ్‌నగరంజిల్లాలో దళితజాతి సంఘములేదని నేను చెప్పినట్లు ప్రకటించబడింది- కాని అట్టి స్టేటుమెంటు నేను యివ్వలేదు- నేను యీజిల్లా పర్యటన చేసినాను- ఈ సంఘములు కలవని తెలుస్తున్నది. ముఖ్యముగా నాగరకర్నూలు కొన్ని యితర తాలూకాలలో సంఘము నిర్విఘ్నముగా పనులు చేస్తూ వున్నది."

కాశ్మీర్ నూతన రాజ్యాంగం

జనవరి 26 న పెద్ద ఎత్తున ఉత్సవం జరపడానికి ఏర్పాట్లు

శ్రీనగర్, జన 21

ఈ నెల 26 న జమ్మూ, కాశ్మీర్ నూతన రాజ్యాంగం అమలులోనికి వచ్చే జనవరి 26 వ తేదీన గొప్ప ఉత్సవం జరపడానికి విస్తృత కార్యక్రమం రూపొందించబడింది.

శ్రీనగర్‌లో పతాకావిష్కరణం, జాతీయ పోలీసు వందన స్వీకారం, అన్ని ప్రభుత్వ భవనాలకు దీపాలంకరణ, సాంస్కృతిక ప్రదర్శనలు మున్నగునవి కార్యక్రమంలో కంటివి ఇదేవిధంగా లడక్‌లో నేటి జమ్మూ మరియు కాశ్మీర్‌లోని ఉత్తర జిల్లా కేంద్రాలన్నిటిలో ఉత్సవాలు జరుగుతాయి.

మఖ్దూం మొహియొద్దీన్

మెదక్ నుండి పార్లమెంటుకు పోటీ

హైదరాబాద్, జనవరి 21

మెదక్ నియోజకవర్గంనుండి పార్లమెంటుకు పోటీ చేస్తున్న ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు మెదక్‌లో ఎన్నికల ప్రచారాన్ని కావించి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. మెదక్ జిల్లా పి-డి-ఎఫ్- కార్యకర్తల సమావేశంలోనూడా ప్రసంగించారు

పి-డి-ఎఫ్- రాష్ట్రంలో ఎన్నికల ప్రచారాన్ని పలుచోట్ల అప్పుడే ప్రారంభించినది.

8 వ మహత్తర వారము
క్రిష్ణా పిక్చర్స్
"సాహస- వీరుడు"
రాజేశ్వర్ రీగల్ లక్ష్మి
సికింద్రాబాద్. హైదరాబాద్. వరంగల్.
నేడు 2 ఆటలు: 6-0, 9-30 గం॥
TRUPIX) ఫ్రియా విడుదల.

25 తేది శుక్రవారము నుండి విడుదల.

పుష్ప పిక్చర్స్ వారి
"అయోధ్యా పతి"
తారలు. ఉపాకిరణ్, అభిభట్టాచార్య, రాజ్‌కుమార్, మనోరమ, నర్వూ.
ఒకే పర్యాయము:
అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
మరియు లక్ష్మి, గుల్బర్గా. పూలీజ్, నాందేడ్. రంజిత్, రాయ్‌చూర్.
Trupix శ్రీరామ్ పిక్చర్ విడుదల సికింద్రాబాద్.

నేటి రాత్రి 4 వ సంయుక్త వారము. నేటి రాత్రి
కడుపుబ్బ నవ్వు పుట్టించు మహత్తరహాస్య చిత్రము.

రూప్‌కమల్ చిత్రా వారి
"బేగుస్తా"
తారాగణం:- కిశోర్‌కుమార్, షకీల్, ముబారక్,
సంగీతం: శంకర్ జైకిషన్.
లిబర్టి హైదరాబాద్. & రాయల్ హైదరాబాద్.
Trupix శ్రీసినీ కార్పొరేషన్ రిలీజ్.

4 వ అద్భుత సంయుక్తవారము.
అన్నపూర్ణా ఫిల్మ్స్ సమర్పించు
'తోడి కోడళ్ళు'
(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, కుటుంబిరావు, రేలంగి, కన్నాంబ, రంగారావు, జగ్గయ్య, రాజసులోచన, సూర్యకాంతం.
దీపక్ మహల్ ప్యారమౌంటు
హైదరాబాద్. సికింద్రాబాద్
రాజరాజేశ్వరి వరంగల్.
నవయుగ రిలీజ్.

జనవరి 25 వ తేదీన మహోజ్వలమైన విడుదల.

భారత నారీమణి పాతివ్రత్య మహిమను చూపు మహత్తర పౌరాణిక గాథ.
వరలక్ష్మి పిక్చర్స్ సమర్పించు
"సతీ సావిత్రి"
(తెలుగు)
తా॥ నాగేశ్వరరావు, ఎస్. వరలక్ష్మి, ఎస్ వి. రంగారావు, నాగయ్య, రేలంగి, సూరిబాబు, సూర్యకళ, ఋష్యేంద్రమణి, సూర్యకాంతం.
దర్శకత్వం:- కె. బి. నాగభూషణం.
ఒకే పర్యాయము:
రాజేశ్వర్ సికింద్రాబాద్. సాగర్ హైద్రాబాద్. మార్కండేయ వరంగల్.
తమపరి మార్పు: హనుమాన్ రాయ్‌చూర్. నాగేశ్వర్ కొత్తగూడెం.
(Trupix) శ్రీమియా విడుదల.



హైద్రాబాదు రాకకు తేదీ మార్పు



కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్యవాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత నవరత్న కల్ప కనిపెట్టినవారు.

హైద్రాబాద్ నందు ప్రతినెల 27 వ తేదీన కాక్‌టుహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్,

ఫోన్:5591. సంప్రదించవచ్చును

సంప్రదింపు వేళలు:

ఉ॥ 9-0 గం॥ నుండి 12 30 వరకు & సా॥ 4 0 గం॥ నుండి 7-30 గం॥ వరకు వారిని కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండులకు వీరు విదూషణములో వ్రయాణము చేసెదరు.

"నవరత్నకల్ప"

వాడండి

రవలు, రత్నములు, ముత్యములు, పగడము, వజ్రము, గోమేధికము, నీలము, నీలమణి వగైరా నవరత్నములతో తయారుచేయబడినది

సమస్త దీర్ఘవ్యాధులకు అమోఘమైన మందు

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే విశ్వాసధనము.

అన్ని స్థానముల అధ్రీనులకు, మరియు విదేశములకు వ్రాయండి:

Navaratna Kalpa Pharmacy Jandhar City (India)

దివ్య రాబడి

తనఖా రాకట్టు

స్వంతహామి మీద

ల వరకు అప్పు

ప్రత్యుత్తరము

న్నయు ఇంగ్లీషులో నే

వలెను.

Bay Trade Centre Commercial Traders Bombay-3

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

బుధవారము, జనవరి 23

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-0 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ & భువనేశ్వరి 7-45 క- వా, 8 00 హిం- వా. 8-15 ఆం-వా, 8-30 ఆంధ్రవిశేషము: ఖయాల్ బిలావల్ ఠుంబిత్ (తీన్‌తాల్) ఝప్ (తీన్‌తాల్) 9 01 వ్రసార సమాప్తి.

సా॥ 12-30 భజన్ (భ), 12-50 ఉ- వా, 1-00 వాద్యసంగీతం (భ), 1-10 గానము ముంబయి (భ), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-45 బాలకాలక 4 15 ప్రసార సమాప్తి.



సా॥ 5-30 జి. శ్రీహరి, బృందం: భక్తి సంగీతం 5 40 స్థానిక ప్రకటనలు 5 45 కర్ణాటక సంగీత పాఠం 6-00 కన్నడమున కార్యక్రమము 6-30 గ్రామసీమ కమ్యూనిటీ ప్రాజెక్టుల, జాతీయ విస్తరణ ప్రణాళికా ప్రాంతాల ప్రగతి నివేదిక వార్తలు, అభిప్రాయములు బజారు ధరలు, వాతావరణము, 7 00 తె-వా, 7-15 వీరు పురుషుడు సుభాషచంద్రబోస్ ప్రసంగము (విజయవాడనుండి రిలే) 7 30 సాంస్కృతిక కార్యక్రమము వంద వాద్యములు: కమూర సంగీతకళ్ళి ప్రసంగము (హిందీ) 7 45 స్టేట్ నాటక ప్రసంగము 8 00 మహాపూర్ నాటిక (శుద్ధానునుండి రిలే) 8 30 కేశాజీ వాణి 9-00 ఆం- వా, 9 15 ఉ-వా, 9-30 సి. భువనేశ్వరి 10-00 హిందూస్తానీ సంగీత కచేరీ విద్వాన్ కాజ్ ఎస్. పట్వర్ధన్ (పూనాయ నుండి రిలే) 11-00 ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని (భ), ఫ్లూట్ నారాయణ్ కీర్తన కచేరీ రాయ్, ఉదయోగ్ జాతికా రాయ్, కమల్ జాన్‌పత్తా, 7-00 (తె-వా), 7-15 అల్లంరాజు సోమేశ్వరరావు యోగసా - ద ర్శా ర్ (అభి) త్యాగరాజ కృతులు మీద సుభాషచంద్రబోస్ (అభి) త్యాగరాజ, 8 00 (ఆ-వా), 8-15 ప్రసారసమాప్తి.

సా॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీషుపాఠము ప్రయాణానుభవములు. బడవమీద కాకినాడ ప్రసంగము, పాఠశాల దినచర్య, 1-00 వాద్యసంగీతము (భ), టి. చౌదయ్య వయోలిన్, టి. ఆర్. మహాలింగం: వేణువు, టి ఎస్. దండపాణి, ఎమ్మత్తయ్య: వీణ పండిట్ రఘుకంఠర్: సితార్, 1-30 గీతములు (భ), సంధ్యాముఖర్జీ, 1-40 (హి-వా), 1-50 (తె-వా), 2 00 వేణువు. నిలయ విద్వాంసుడు, 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రకృతిపరిశీలన హిందీ పాఠము, 2 40 వేణువు: నిలయ విద్వాంసుడు, 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మన జాతీయ పెండా, సామెతలు, కథలు: దున్నబోతేదూడలలో, మేయబోతే ఆవులలో సంగీత పాఠము, 3-20 ప్రసార సమాప్తి. సా॥ 5-30 సంగీత సంచిక శ్యామశాస్త్రి విశేషసంచిక శ్యామశాస్త్రి జీవితము శ్యామశాస్త్రి కృతులు, 6-00 స్థానిక ప్రకటనలు, వాతావరణము, 6 05 ప్రాంతీయ వార్తలు, 6 15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటో కొల్లిపరలో ఇవియు అన్నమాచార్య కీర్తన చిత్రలోకము: మూడింగ్ ప్రసంగము, వాద్య బృందము మద్రాసెట్టి క్రింద లోకాభిరామాయణం, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 (తె-వా), 7-15 గ్రామస్థుల కార్యక్రమం వీరపురుషుడు సుభాషచంద్రబోస్ ప్రసంగము. 7-30 వి- ప్రభావతి రామానన్ను-మోహన (అభి) త్యాగరాజ శ్రీ సత్యనారాయణ- తుళధరం తువరాళి (రూపకం) దీక్షితర్ మూడవ నవావరణ-కానడ (రూపక) స్వాతి తిరునాళ్, 7-45 మాచిరాజు సాంబయ్య: బ్రహ్మోదయక్షగానం ప్రసంగము వేదాంతం జగన్నాథశర్మ (మద్రాసునుండి రిలే), 8-00 మహాపూర్ నాటిక మరాటీ మూలకథ: రవీంద్రపింజే (మద్రాసునుండి రిలే), 8-30 కేశాజీ వాణి, 9 00 (ఆం-వా), 8-15 కోట రామకృష్ణయ్య: పయోలిన్, 9-30 అమరవాణి సంస్కృత సంచిక మాన్య, సర్వజ్ఞాన: సింగరి లక్ష్మీకాంతం భర్తృహరి జీవితచిత్రము వ్రసంగము భర్తృహరి సుభాషితములు ముద్రాలాక్షస నాటకఘట్టము వేద కథనము, 10-15 కోటరామకృష్ణయ్య: పయోలిన్, 10-30 ప్రసార సమాప్తి.

నోటీసు మహాకమా, అదాలతు దివానీ మున్సిఫ్ కోర్టు

తాలుకా నిర్మల్, జిల్లా ఆదిలాబాద్.

బయిజాలాస్, శ్రీ యస్. గోవిందరావు జోషి బి ఎ ఎల్. ఎల్. బి మున్సిఫ్, నిర్మల్.

నంబర్ మొకద్దమా (25/2) 1956 నిసాన్ మహారియా, ముకద్దమా (85, 11 జనవరి 1957

దేవుబాయి, బనామ్, శివుబాయి.

దావాదారి, తహత్‌దఫా 9 రూల్ నం. (4)

జాబితా జీవానిహిందా,

బనామ్, (1) శివుబాయి భర్త గంగారాం కులం గొల్ల వయస్సు 40 వృత్తి వ్యవసాయము నివాసము సూర్యాపురం తాలూకా నిర్మల్.

ప్రకటన భరీకు అవ్వల్, దేవుబాయి నివాసము సూర్యాపురం యీమె ఒకదరఖాస్తు తహతుదఫా 9 రూల్ నం. (4) జాబితా జీవానీ పేషు చేసినాది, మరియు పార్టీంబినాదిగదా దరఖాస్తు కాగజారి నుంచూను చేయవలసినది ఎన్నోసార్లు నీ హాజరికొరకు నోటీసు జారీచేయడమైనది, కాని నీకాతీమీద నోటీసు తామీలు కానులేదు. మరియు నీవు తామీలు నోటీసులో భయపడుకుంటు దాగియున్నట్లు తెలియుచున్నది. భరీకు అవ్వల్, నీహజరీ చేయటానికి యిస్తేహారు ప్రకటనకొరకు అనగా ప్రార్థించినాది. నీవు తెలియచేయడమేమనగా నుందు వచ్చే పేషి 22 జనవరి 1957 వారము మంగళవారము సమయము 10-30 ఘంటలకు ప్రార్థిస్తున, నీ స్వంతమేకాని లేక వకీలుతోనే కాని అదాలతుకు హాజరుఅయ్యి మంజూరి దరఖాస్తు కాగజారి మరించి కైవాణదహి పైరవిచేయవలయును. లేనియెడల, హజ్జెజాబితా కార్యాయికాగలదు. మరియు నీది ఏలాంటి ఉజరు ఉండకూడదు కనుక తేది 11 జనవరి 1957 నా సంతకము మరియు కోర్టు ముద్రణతో జారీ చేయడమైనది.

సయ్యదు హబీబుద్దీన్
మున్సిఫ్ అదాలత్
సయ్యద్ హబీబోద్దిన్ గారు.

నగర వార్తలు

హైద్రాబాద్ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ పక్షపు ఎన్నికలలో స్వతంత్రంగా అభ్యర్థుల నిలబెట్ట తలుస్తున్నది. ఈ సంస్థ అభ్యర్థులు ఏ ఇతర పార్టీల పేరు మీదగాక స్వయంగా తమ పార్టీ పేరుతోనే ఎన్నికలలో నిలబడుతారు. దీని ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని స్పష్టంచేస్తూ రైతులంతా తమ సంస్థ అయిన కిసాన్ కాంగ్రెస్ అభ్యర్థుల బలపరచాలని పార్టీ అపీల్ చేసినదని తెలిపారు.

... ...

ఆంధ్ర ప్రదేశ్ ప్రజా సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఒక పత్రికా ప్రకటనలో హైన్నూరు కాలూకా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శియైన ఎస్. రామన్న కాంగ్రెస్‌కు రాజీనామా ఇచ్చి పి. ఎస్. పి లో చేరినట్లు తెలుపుతున్నారు.

పై ఎం సి. ఎ. ను ఎదుటగా బర్కత్‌పూరాలోగల నాగార్జున సాగర్ ఫీడ్ ఇంజనీరు కార్యాలయం జనవరి 24 న మూసివేయబడి నాగార్జున సాగర్ ఆనకట్ట ప్రాంతంలో విజయపురి ఉత్తరంలో 31 వ తేదీన తిరిగి తెరువబడగలదు. ఉత్తర విజయపురి నల్లగొండ జిల్లాలోగలదు.

హైద్రాబాద్ హోటల్ వర్కర్స్ యూనియన్ బస్ సర్వీస్ (రిజిస్టర్డు) ఎన్నికలు 20 న తేదీన మియ్యాఖాన్ అధ్యక్షతన జరిగినవి. దీనికి తిరిగి భక్తావర్ ఖాన్ ఎన్నికయినారు అధ్యక్షునిగా- ఇంద్ర పాల్ సింగ్ కార్యదర్శిగా వచ్చారు. నలుగురు సభ్యులు వర్కింగ్ కమిటీకి తీసుకోనబడినారు.

తేదీ 20-1-57 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు హైద్రాబాదు నుమూస్తాల సంఘం అబిడ్‌రోడ్ కార్యాలయంలో శ్రీ మహేంద్ర శాస్త్రి అధ్యక్షతన ఒక బహిరంగ సభ జరిగినది.

విందులో శ్రీ పి. వాసుదేవ్ ప్రధాన కార్యదర్శి హైద్రాబాదు నుమూస్తాల సంఘం నారాయణ మరియు అబిడ్‌రోడు కార్యాధ్యక్షులు శ్రీ నాగోరావు జీనాదు ప్రసంగించారు- పబ్లిక్ అండ్ ఎస్టాబ్లిషెమెంట్ రట్టాన్ని సక్రమంగా అమలు జరిపించుటకు సూచి వీరు కన్సిడిరించారు-

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు, జనవరి 21

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్ (మద్రాసు) 1956 డిసెంబర్ 31 తో అంతమైన సంవత్సరములో రు. 30,39,306 6 6 లాభాన్ని పొందినది. అందు అంతకు ముందు సంవత్సరపు అకౌంటు రు 2 28 299 3 11 చేరి ఉన్నది.

ఆదాయంలోనుండి డైరెక్టర్లు ఈ క్రింది కేటాయింపులు చేశారు.

పన్నులకు రు. 14,00,000 రిజర్వు నిధి కూర్చుటకు రు. 6,00,000 ఉద్యోగులకు బోనసు రు. 3,50,000.

మేనేజింగ్ డైరెక్టర్లకు వచ్చే సాధారణ సమావేశంలో 10 శాతం డివిడెండ్ను చెల్లించాలని డైరెక్టర్లు నిర్ణయించారు. అది రు. 4 91,020 వరకు ఉంటుంది. మిగిలిన రు. 2,52,286-6-6 ముందు సంవత్సరానికి ఉంటుంది.

శ్రీల దుస్తులఅలంకరణపోటీలు

హైద్రాబాద్, జన 21

నిన్న రాత్రి ఎగ్జిబిషన్ క్లబ్‌లో జరిగిన శ్రీల దుస్తుల అలంకరణ పోటీలో శ్రీమతి సంధాన త్రిభువన బహుమతి, శ్రీమతి ఉమా ఖారే రాష్ట్రీయ బహుమతి, శ్రీమతి ఆలీభాగ్ కు తృతీయ బహుమతి లభించినవి.

చీరకట్టుమన్నదు యితరపోటీలో మరూరి కనులా అనుకూలత, మల్లిక్ నాజ్, సుల్తానా, మరూరి బలూజాలకు బహుమతులు లభించినవి.

యు-ఎన్ ఐ-ఎన్-కు చెందిన మరూరి లలితాదేవి ఈ పోటీల నిర్వహణలో ముఖ్యపాత్ర వహించినది.

(స్వ-వి)

జగిత్యాల ప్రభుత్వోన్నత పాఠశాల

జగిత్యాల, జన 21

జగిత్యాల ప్రభుత్వోన్నత పాఠశాల వార్షికోత్సవము 26,27 జనవరి 1957 శని, ఆదివారములలో మహాపాఠశాలావరణములో జరగును. శ్రీ వి పి ఆర్. విఠల్ బి ఎ-ఎన్ కరెక్టరు కరీంనగరంగారు ఈ యుత్సవమునకు అధ్యక్షత వహింతురు.

కమ్యూనిస్టుల అరెస్టు జమీన్‌పై విడుదల

హుజూరాబాద్, జన 21

హుజూరాబాదు తాలూకా పెంచికల్ దిన్నె గ్రామంలో 1. అరబుండి ఓంకార్ ప్రసాద్, 2. అరబుండి లక్ష్మీనారాయణ, 3. కె. నారాయణ (నల్లగొండజిల్లా కమిటీ సభ్యులు), 4. చిలకరాజు లక్ష్మీపతి, 5. పాను గంటి వేలాద్రి, 6. ముత్యాలు, 7- కంసాలి రామకృష్ణయ్య (గ్రామ కమ్యూనిస్టు కమిటీ సభ్యులు) గార్లను 1957 జనవరి 17 సాయంకాలం కరీంనగర్ పోలీసు జమేదారు 5 6 మంది కానిస్టేబుల్సుతో పెంచికల దిన్నె వెళ్ళి 382 సెక్షన్ క్రింద అరెస్టు చేసి హుజూరాబాదుకు తీసుకొచ్చారు. 18 న కేడీ-హుజూరాబాదు మెజిస్ట్రేటు గారి ఎదుట బాఖిల్ చేశారు. వారు 7 మంది నిరసికలకు 200/- రూ-జామీను తీసుకొని వేలపై విడుదల చేశారు.

క్రమంగా తెలుగుకు ప్రాధాన్యం

హైద్రాబాద్, జన 21

తెలుగు భాషకు క్రమక్రమంగా అధికార భాష హోదాను ఇవ్వడం జరుగుతుందని నేడొక అధికార ప్రతినిధి తెలియజేసినారు. ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లాలో మాత్రమే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగుకు రాజకీయ భాషగా వలయు అర్హత ఇవ్వడం జరుగుతున్నదట. దాని పర్యవసానముగా దృష్టియందుంచుకొని ఇతర జిల్లాలలో ఉన్న యత్నపర్యాలు గైకొనబడగలవని ప్రభుత్వప్రతినిధి విలేఖరులకు తెలియజేసినారు.

శాసన సభకు ఉప ఎన్నికలు

భద్రాచలం, ప్రొద్దుటూరులకు కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

విజయవాడ, జన 20

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఎన్నికల కమిటీలు సమీక్షించుటకు ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఉప ఎన్నికలలో పోటీచేయడానికి భద్రాచలం రిజర్వుడుస్థానం నుండి శ్రీమతి వాణి రామారావును ప్రొద్దుటూరు నియోజకవర్గంనుండి శ్రీ పి ఎర్రయనిరెడ్డిని నిర్ణయించినది.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ఈక్రింది వారు హాజరైనారు:

శ్రీ నీలం సంజీవరెడ్డి, కళా వెంకట రావు, దామోదరం సంజీవయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి, పార్థసారథి పట్టం రాజా, పి. వెంకట రావు శ్రీయుతులు విజయవాడ గోపాలరెడ్డి ఎస్-టి- రంగా, గొట్టు లక్ష్మన్నగార్లు ఎన్నికల కమిటీ సమావేశంలో పాల్గొనలేదు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. నీలకంఠయ్య ఎన్నికను ఎన్నికల ట్రిబ్యూనల్ రద్దుచేయడంవల్ల భద్రాచలం స్థానం, కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. బాల నారాయణ రెడ్డి మరణించడం వలన ప్రొద్దుటూరు స్థానం ఖాళీఅయినవి.

కర్నూలు పార్లమెంటరీ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి పేరును ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ప్రకటిస్తారు.

పి-పి-సి- నేటిసాయంత్రం మరల సమావేశమై ఎన్నికల ప్రచారాన్ని గురించి చర్చించింది.

మహాసతి మేలా

ఇండియాలో తొలిసారిగా

ఫిబ్రవరి 3 న ప్రారంభం

చిత్తూరుగర్, జన 21

భారత దేశంలో తొలిసారిగా విస్తారం చేయబడుతున్న మహాసతి మేలా రాజస్థాన్‌లోని చారిత్రకపట్టణమైన యీక్కడ ఫిబ్రవరి 3 నుండి జరుగుతుంది.

కేవలం హిందూ స్త్రీలు మాత్రమే యిందు పాల్గొనాలి. భర్తతోపాటు సహగమనం చేసిన "సతి" ల జ్ఞాపకార్థం గతంలో ముస్లిం పాలకుల చేతులలోపడే బదులు ఆత్మహత్యలు చేసుకొన్న స్త్రీల జ్ఞాపకార్థం యీ ఉత్సవం జరుగుతున్నది.

వేలం పాట.

మహబూబ్ కాటేజి

29-1-1957 వ తేది (మంగళవారము) ఉ॥ 10-0 గం॥

హుజూరునగరమందిన నైజామ్ ప్రైవేట్ ఆస్తికి చెంది, హైద్రాబాద్ పల్లి పర్వత ప్రాంతమైన విశాలాబాద్ వద్ద రెండు అంతస్తుల బంగ్లా.

వేలకొలది చెట్లు, పెద్ద హాలిలో కూడిన 100 ఎకరముల స్థలము ఖరీదు కొరకు కనుగొనుట, ఎక్కువ పాట దారునకు స్థలము వద్దనే అప్పజెపబడును.

జె. మూసా అండ్ సన్స్.

గవర్నమెంట్ మరియు పబ్లిక్ ఆక్షనీర్స్,
దివాన్‌దేవిడి, హైద్రాబాద్.
ఫోన్ నెం. 5111.

నేటి రాత్రి నేటి రాత్రి

నేషనల్ పిక్చర్స్ సమర్పించు

"పరాశక్తి"

[తెలుగు]

తారలు. శివాజీగణేశన్, జా. శ్రీరంజని, రాజసులోచన.

ప్యారడైజ్ సికింద్రాబాద్. కమల్ హైద్రాబాద్.
మరియు చౌదరి వరంగల్. క్రిష్ణా నల్గొండ.

(Trupix) కర్నాటక్ ఫిల్మ్స్ విడుదల.

జనవరి 22, 23, 24 తేదీలలో ప్రత్యేక మ్యాటిని

క్రిష్ణా పిక్చర్స్

"అమలక్కలు"

తారలు. పద్మిని, పి. టి. రామారావు

అశోక్ దాదా దు.

Trupix

నేటి రాత్రి నేటి రాత్రి

దీప్ అండ్ ప్రదీప్ ప్రొడక్షన్స్ వారి

"ఏక్ యులక్"

(18 నిమిషముల గేవాకలర్ సన్నివేశములు)

తారాగణం: ప్రదీప్‌కుమార్, వైజయంతిమాల, అనితగుహ, రాజేంద్రకుమార్, లలితాపవార్, ప్రాణ్, ఓంప్రకాశ్,

ప్రభాత్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.

తాజ్ మహల్ హైద్రాబాద్.

చూపబడినరోజులు కాక్‌టుహల్ టాకీస్‌లో మాత్రమే.

ప్రవేశరుసుము: 2-4 0, 1-8-0, 1-3-0, 0 15-0, 0-10-0, -6 00

(Cima) గిరిఫిల్మ్స్ కార్పొరేషను రిలీజ్.

10 వ గొప్పవంయుక్త వారము

తారాగణం :- అంజలీదేవి, శాంతి, నాగేశ్వరరావు,

సాగర్ హైద్రాబాద్ మినర్వా సికింద్రాబాద్.

Trupix భ్రమియా విడుదల

టెండరు నోటీసు

ఈ క్రింద ఉచాహరించబడిన సామానులను లారీలద్వారా గమ్యస్థానములకు రవాణాచేయుటకు ఎక్జిక్యూటివ్ ఇంజినీర్, స్టోర్సు డివిజన్ నాగార్జునసాగర్ డామ్, లెఫ్ట్ కెనాల్, విజయపురిసౌత్, నీల్డు టెండర్లను కోరుచున్నారు.

క్రమ సంఖ్య	వివరములు.	రవాణా చేయవలసిన సామానుల అంచాన మొత్తము టన్నులు	డిపాజిట్టు పెట్టవలసిన ఎర్నెస్టు పైకము	టెండరు ఫారము ఖరీదు	టెండర్లు సంపదవలసిన ఆఖరు తేది
1.	హైద్రాబాద్‌లో రైల్వే స్టేషనుల నుండి లోకల్ గోదాములకు సిమెంటును ఎత్తుడు దింపుడు చార్జీలతో సహా రవాణాచేయుటకు.	5,000	250-0-0	1-1-0	5-2-1957
	హైద్రాబాద్ నుండి నాగార్జునసాగర్ డామ్ లెఫ్ట్ కెనాలకు, ఎత్తుడు, దింపుడు చార్జీలతో సహా సిమెంటును రవాణా చేయుట.	5,000	2500-0-0	4-1-0	"
	హైద్రాబాద్‌లో రైల్వే స్టేషనుల నుండి ఇతరైన సామానులను లోకల్ గోదాములకు రవాణాచేయుట.	2,000	150-0-0	1-1-0	"
	హైద్రాబాద్ నుండి నాగార్జునసాగర్ డామ్ లెఫ్ట్ కెనాలకు ఇతరైన యంత్ర సామానులనురవాణా చేయుట.	2,000	1,500-0-0	4-1-0	"
	హైద్రాబాద్ రైల్వే స్టేషనుల నుండి లోకల్ గోదాములకు, ఎత్తుడు, దింపుడు చార్జీలతోసహా, ఇతరసామానులను రవాణాచేయుట.	2,000	150-0-0	1-1-0	"
	హైద్రాబాద్ నుండి నాగార్జున సాగర్ డామ్ లెఫ్ట్ కెనాలకు ఎత్తుడు, దింపుడు చార్జీలతో సహా, ఇతర సామానులను రవాణాచేయుట	2,000	1500 0-0	4-1-0	"

నోటు.- (ఎ) టెండరుఫారములు అసిస్టెంటు ఇంజనీర్, స్టోర్సు సబ్‌డివిజన్. నాగార్జునసాగర్ డామ్, బర్కత్‌పుర, హైద్రాబాద్-(బ) వారి కార్యాలయము నుండి నియమిత ఫీజు పోస్టల్ ఆర్డర్లద్వారా చెల్లించిన పొందగలరు.

(బి) టెండరుఫారములు పైన తెలుపబడిన వస్తువులకు విడివిడిగా కోరవలసియుంటుంది.

(సి) కంట్రాక్టు సాధారణముగా పని మొదలుపెట్టిన తేదినుండి మూడు నూనములవరకు అమలులో ఉంటుంది.

(డి) టెండర్లలో తెలుపొందినవారు 1957 సం॥ ఫిబ్రవరి మొదటి వారము నుండి పని మొదలుపెట్టవలెను.

నం॥ డి. సీతారామారావు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్టోర్సు డివిజన్.

Printed ublished by N. NarothamReddy M. A at the Golkonda Publications Lim